# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 27, ఏప్రిల్ 2026 | 16 పేజీలు




2వ పేజీలో...

## స్వీయ గణనలో ప్రతి ఒక్కరూ వివరాలను నమోదు చేసుకోవాలి

**ఎస్పీ మహేష్ బిగితే**

**స్వీయ గణనలో జిల్లా ఎస్పీ వివరాలను నమోదు**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

స్వీయ గణనలో ప్రతి ఒక్కరు వివరాలను నమోదు చేసుకోవాలని ఎస్పీ మహేష్ బిగితే తెలిపారు. జనగణన-2027లో భాగంగా ఆదివారం జిల్లా ఎస్పీ మహేష్ బిగితే




2 లో..

# స్వీయ గణనలో ప్రజలు భాగస్వాములు కావాలి

**ఆధునిక సాంకేతికతతో డిజిటల్ జన గణన**

**వివరాలు ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలి**

**సమాచారం గోప్యంగా భద్రపరుస్తాం**

**కలెక్టర్ చిత్రా మిశ్రా**

**స్వీయ గణనపై పవర్ ప్రజెంటేషన్**

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త: జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రతి ఒక్కరు వారి వివరాలను స్వయంగా నమోదు( స్వీయ గణన) చేసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియలో జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు.జిల్లాలో చేపడుతున్న జన గణనలో భాగంగా స్వీయ గణన కార్యక్రమంపై ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. స్వీయ గణన ప్రక్రియపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వీయ గణనలో ప్రతి కుటుంబం తమ గృహానికి సంబంధించిన వివరాలను స్వయంగా ఆన్లైన్ ద్వారా ఫోన్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇది సులభమైన సురక్షితమైన పారదర్శకమైన విధానమని పేర్కొన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో స్వీయ గణన ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు కొనసాగుతుందన్నారు.. జనాభా గణనలో గృహముల నివాసయోగ్య స్థితి, వసతులు మతము, షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగలు, కుటుంబ యజమాని పేరు త్రాగునీటి వసతి గృహ వినియోగం ఇంధనం వంటి వివరాలతో కూడిన 34 రకాల ప్రశ్నలు ఉంటాయని తెలిపారు. ఈ సమాచారం దేశ ప్రగతి,అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

## రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం



**పదవి పోయాక కేటీఆర్ కు రైతులు గుర్తుకు వస్తున్నారు**

**రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లకు సమగ్ర ఏర్పాట్లు**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

చందుర్తి/ ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆది శ్రీనివాస్ ఆదివారం స్పందించారు, ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనలతో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అధికారులు సమన్వయంతో పనులు వేగవంతం చేస్తున్నారని చెప్పారు.జిల్లాలో వ్యవసాయ అధికారులు, డీఎస్ఓ, డి.సి.ఓ, డి.ఎం.లు కలిసి రైస్ మిల్లర్లకు

2 లో..

## ఎంపీడీవోల చేతికి కుటుంబ ప్రయోజన పథకం

**బాధిత కుటుంబాలకు వేగంగా ప్రయోజనం చేకూరేలా**

**రెవెన్యూ నుండి ఎంపీడీవో లకు బాధ్యతలు అప్పగింత**

**గ్రామాల్లో విస్తృత ప్రచారం**

**అవగాహనతోనే బాధితులకు ప్రయోజనం**

మల్యాల/ప్రభాతవార్త

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం రెవెన్యూ అధికారుల నుంచి ఎంపీడీవోలకు ప్రభుత్వం బాధ్యత లను అప్పగించింది, జాతీయ సామాజిక సహాయ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రెవెన్యూ ఆధీనంలోనే ఉన్నటువంటి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం(ఎన్ ఎఫ్ బి ఎస్) నిర్వహణ బాధ్యతల ను ఇకనుండి మండల పరిషత్ అధికారులే నిర్వహించాల్సి ఉంటుంది, ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది, రెవెన్యూ శాఖలో అధిక పని భారం వల్ల సకాలంలో ఈ పథకం అమలు ఇబ్బంది కరంగా మారడంతో, గ్రామీణాభివృద్ధి మండల పరిషత్



2 లో..

ఆధీనంలో అయితే సులభంగా ఈ పథకాన్ని అమలు వీలుంటుందని భావించిన ప్రభుత్వం ఎంపీడీవోల పరిధిలోకి ఈ స్కీమును తీసుకువచ్చారు, అయితే ఈ పథకం పై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తే పేద కుటుంబాలకు న్యాయం జరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు, గతంలో రెవెన్యూ

## స్వీయ గణనలో ప్రజలు భాగస్వాములు కావాలి

### మొదటి పేజీ తరువాయి..

se.censes.giv ఈ పోర్టల్ ద్వారా ప్రజల మొబైల్ నెంబర్ తో లాగిన్ అయి గృహాన్ని జియో ట్యాగ్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. నమోదు పూర్తయిన తర్వాత హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి జనరేట్ అవుతుందన్నారు. ప్రజలు తమ కుటుంబ వివరాలను సుమారు 15 నిమిషాల్లో నమోదు చేసి ఈ ప్రత్యేకమైన సెల్ఫ్ ఇన్వరేషన్ ఐడి పొందవచ్చున్నారు. స్వీయ గణన నమోదు అనంతరం వచ్చిన ఐడిని భద్రపరచుకొని ఇండ్ల గణన సమయంలో ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్ కు ఐడి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. గృహాల జాబితా లెక్కింపు సమయం ఎన్యుమరేటర్లు సూపర్వైజర్ల ద్వారా తమ తమ కుటుంబ వివరాలనుధ్రువీకరిస్తారని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో డిజిటల్ జనగణన నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు అనుబంధ కార్యాలయాలు సంస్థల అధికారులు ఉద్యోగులు స్వీయ గణనలో పాల్గొనేలా ప్రజలు పౌరులను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని సూచించారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. జిల్లాలో ప్రజలు స్వీయ గణనలో పాల్గొనేలా కృషి చేసేందుకు బాధ్యతాయుత అధికారులను నియమించామని తెలిపారు. ప్రజల నుంచి సేకరించిన ఈ సమాచారం గోప్యంగా భద్రపరుస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు నిర్భయంగా వివరాలను నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జనాభా గణన తొలిదశ మే 11 నుంచి ప్రారంభమవుతుందని జూన్ 10 వరకు కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. అందులో న్యూమరేటర్లు ఇండ్ల జాబితా గణన చేపడతారని పేర్కొన్నారు.హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ (హెచ్ఎల్వో)లో భాగంగా బ్లాకులవారీగా ఇళ్లకు నెంబర్లు కేటాయిస్తామన్నారు. రెండో దశలో 2027 ఫిబ్రవరి 9 నుంచి 25 వరకు వ్యక్తిగత వివరాల సేకరణ ఉంటుందని వివరించారు. స్థానికులతోపాటు ఇతర రాష్ట్రాలు, జిల్లాల వారు కూడా ప్రస్తుతం నివాసం ఉంటున్న ప్రాంతంలోనే జనగణనలో పాల్గొనాలని సూచించారు. పౌరుల వ్యక్తిగత వివరాలు అత్యంత గోప్యంగా ఉంటాయని కలెక్టర్ చెప్పారు. ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డు నెంబర్లు, ఇతర డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాల్సిన అవసరం లేదన్నారు.స్వీయ గణన సందర్భంగా ఏమైనా ఇబ్బందులు తలెత్తినా సమస్యలు వచ్చినా టోల్ ఫ్రీ నెంబర్ 1855లోకాల్ చేయవచ్చని పేర్కొన్నారు. జన గణనలో భాగంగా జిల్లాస్థాయిలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. మండల స్థాయిలో చార్జ్ ఆఫీసర్లు తాసిల్దారులు, అర్బన్ లో మున్సిపల్ కమిషనర్లు వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లాలోని 16 మండలాలు జమ్మికుంట, హుజురాబాద్ ,చొప్పదండి మున్సిపాలిటీలు కలుపుకొని 1227 హౌస్ లిస్టింగ్ బ్లాక్లుగా విభజించామని పేర్కొన్నారు. మొత్తం 1234 మంది ఎన్యుమరేటర్లు215 మంది సూపర్వైజర్లు జనగణలో పాల్గొంటారని తెలిపారు. కరీంనగర్ కరీంనగర్ నగర పాలక సంస్థలో 666 బ్లాకులుగా విభజించామని 733 మంది ఎన్యుమరేటర్లు 122 మంది సూపర్వైజర్లు విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. వీరందరికీ జన గణనపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలంతా స్వీయ గణనతో పాటు జనాభా గణనలో స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా ప్రణాళిక అధికారి రామ్ దత్తారెడ్డి, ఎస్ఓ కిషన్ రావు, జిల్లా సెన్సెస్ ఇన్చార్జి తిరుపతి,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### మొదటి పేజీ తరువాయి..

అలాట్మెంట్లు కేటాయిస్తూ గోదాములను పరిశీలిస్తూ కొనుగోళ్లను సజావుగా నిర్వహిస్తున్నారని తెలిపారు,గత ప్రభుత్వ హయాంలో రైతుల పట్ల చూపిన నిరక్ష్యాన్ని గుర్తుచేశారు. 2022 సంవత్సరంలో కొనుగోలు కేంద్రాల ద్వారా ఒక్క క్వింటాల్ కూడా కొనలేదని, 2023 రబీ సీజన్లో కేవలం 161 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని అన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 రబీ సీజన్లో 56,614 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి రైతుల పట్ల తమ నిబద్ధతను చాటిందని పేర్కొన్నారు.జిల్లాలో ఈ సీజన్లో సుమారు 2,42,000 ఎకరాల్లో వివిధ పంటలు పండించగా, అందులో 1,89,000 ఎకరాల్లో వరి సాగు జరిగిందని, దాదాపు 4,50,000 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు చేపడుతోందన్నారు.రైస్ మిల్లుల్లో స్థలాభావం ఉన్నప్పటికీ, ఇప్పటివరకు 24 రైస్ మిల్లర్లకు 1,42,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నిల్వ సామర్థ్యం ఉందని, మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో 40,000 మెట్రిక్ టన్నుల నిల్వకు గోదాములు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అదనంగా అవసరమైతే అపారెల్ పార్క్ వద్ద గోదాములను వినియోగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఎఫ్సీఐ గోదాముల అలాట్మెంట్ ఆలస్యమవుతున్నప్పటికీ, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం అన్ని ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటోందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై కేటీఆర్ రాజకీయాలు చేయడం సరికాదని, రైతుల మనోధైర్యాన్ని దెబ్బతీయొద్దని ప్రతిపక్షాలను హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడం ప్రభుత్వ బాధ్యతగా తీసుకుని, రైతులను రాజులుగా నిలబెట్టే ప్రభుత్వం ఇదేనని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సర్పంచులు కటకం మల్లేశం, దేవరాజు,బొజ్జ మల్లేశం, పులి సత్యం గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి నాయకులు గొట్టే ప్రభాకర్,ముస్కు మల్లారెడ్డి, ఏనుగుల లచ్చిరెడ్డి, కర్ణాకర్ రెడ్డి, ఎండి అజీమ్, ఇసాక్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోల చేతికి కుటుంబ ప్రయోజన పథకం

### మొదటి పేజీ తరువాయి..

అధికారుల చుట్టూ తిరిగిన ఈ పథకం ప్రయోజనం చేకూరోలేదని ప్రస్తుతం ఎంపీడీవోల బాధ్యత అప్పగించడంతో పేదలకు ఆర్థిక సహాయం సకాలంలో అందే అవకాశం ఉందని అంటున్నారు, పేద కుటుంబాలకు చెందినవారి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వారి కోసమే సామాజిక భద్రత కల్పించేందుకుగాను ప్రవేశపెట్టిన ఈ పథకంలో కుటుంబ యజమాని మరణించిన ఎడల ఆ కుటుంబానికి ఒకేసారి ఏక మొత్తంలో రూ, 20 వేలను కుటుంబంలోని వ్యక్తులకు నామినీ లకు బ్యాంకు ద్వారా చెల్లింపు అయ్యేలా వర్తింపజేయడం దీని ఉద్దేశం, అంతేకాకుండా, కుటుంబ యజమాని మహిళ ఆయనతో కుటుంబ పోషకురాలు గా పరిగణిస్తారు,!! ఈ స్కీం కుఎవరు అర్హులు అంటే;వ్యక్తి సహజ లేదా ప్రమాదవ సంభవించిన మర్నణ,మరణించిన కుటుంబ యజమాని దారిద్ర రేఖకు దిగువ.( బిపిఎల్) అయి ఉండి ఆహార భద్రత కార్డు ఉన్నవారు మాత్రమే అర్హులు,!!!వీరు అనర్హులు: అమ్ ఆద్మీ బీమా యోజన, జన శ్రీ భీమ యోజన, ఆపద్బంధు, పథకాల ద్వారా లబ్ధి పొందిన వ్యక్తులు అనర్హులు !!!మృతుని వయస్సు; కుటుంబ పెద్ద లేదా యజమాని అయిన వ్యక్తి వయస్సు 18!! 59 సంవత్సరంలోపు ఉండాలి,!!!దరఖాస్తు విధానం; మృతునికి సంబంధించిన కుటుంబం వివరాలు దరఖాస్తును సమీప మీ సేవలో ఆన్లైన్ చేసి సంబంధిత మండల పరిషత్ కార్యాలయంలో ఒక సెట్ జిరాక్స్ ప్రతిని అందజేయాలి, అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన అనంతరం వాస్తవం అయినట్లయితే మంజూరు చేసి లబ్ధిదారునికి ఆర్థిక సహాయం ను బ్యాంకు డైరెక్ట్ డెబిట్ ట్రాన్స్ఫర్ ద్వారా జమ చేస్తారు, మరిన్ని వివరాలకు సంబంధిత మండల ఎంపీడీవో కార్యాలయంలో సమాచారం అందుబాటులో ఉంటుంది,

## స్వీయ గణనలో ప్రతి ఒక్కరూ వివరాలను నమోదు చేసుకోవాలి

### మొదటి పేజీ తరువాయి..

ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అందరూ జనగణనలో భాగంగా తమ కుటుంబ సభ్యుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని, సరైన సమాచారం అందించడం ద్వారా సమగ్ర గణాంకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.జనగణన విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు చురుకుగా పాల్గొని బాధ్యతగా వివరాలు నమోదు చేసుకోవలని పిలుపునిచ్చారు.

### స్వీయ గణాలలో వివరాలు నమోదు చేసుకున్న చైర్పర్సన్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన గణన 2027 లో భాగంగా మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ స్వీయ గణనలో వివరాలను నమోదు చేసుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సందీప్ కుటుంబ వివరాలను స్వీయ గణనలో నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వృధాగా మారిన శ్యామ కుంట కూరగాయల మార్కెట్ భవనం

### ఉపయోగంలో లేకపోవడంతో అసాంఘికగా కార్యక్రమాలకు అడ్డాగా మారిన మార్కెట్ భవనం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన వేములవాడ భగవంతరావు నగర్ రోడ్డు లోని శ్యామ కుంట కూరగాయల మార్కెట్ భవనం నిరుపయోగంగా మారి నిరక్ష్యాన్లికి నిదర్శనంగా నిలుస్తోంది.సరైన నిర్వహణ లేకపోవడంతో ఈ భవనం బూత్ బంగ్లాగా మారింది. కొందరు కూలీలు తాత్కాలికంగా వినియోగించడం వల్ల లోపల ఉన్న ఫర్నిచర్ పాడైపోయింది. అంతేకాదు, మందుబాబులకు అడ్డాగా మారినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. వేములవాడ పట్టణంలోని నడిబొడ్డున దాదాపు మూడు కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ సమీకృత కూరగాయల మార్కెట్ భవనం ప్రజలకు ఉపయోగపడకపోవడం వల్ల ప్రజా ధనం వృథా అవుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. భవనంలో ఏర్పాటు చేసిన ఫ్యాన్లు ఫర్నిచర్ తదితర వస్తువులు దొంగతనానికి గురవుతున్నాయి. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం పూర్తిగా నిరుపయోగంగా మారింది.ప్రస్తుత పరిస్థితుల్లో ఇక్కడ కూరగాయల మార్కెట్ నిర్వహణ సాధ్యం కాదని భావిస్తున్న అధికారులు.. దీనికి ప్రత్యామ్నాయంగా భవనాన్ని అద్దెకు ఇచ్చే అవకాశాలపై దృష్టి సారించాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ కోరారు..ప్రభుత్వ లేదా ప్రైవేట్ సంస్థలకు దీర్ఘకాలిక అద్దెకు ఇస్తే మున్సిపాలిటీకి కొంతైనా ఆదాయం వస్తుందని అన్నారు.ప్రజా ధనం వృథా కాకుండా మున్సిపల్ పాలకవర్గం వెంటనే చర్యలు తీసుకుని ఈ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని కోరారు...

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

వర్ధన్నపేట/ఏప్రిల్ 26 ప్రభాత వార్త

వర్ధన్నపేట మండలం వెంకట్రావు పల్లి గ్రామంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,గ్రామ సర్పంచ్ కుల్లా పావని యాకాంతం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా , కాంటాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు ఆలయ చైర్మన్ ప్రభాకర్,మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న,ఏపీఎం రమణాచారి, మహేందర్, చిరంజీవి,నిర్వహుకులు లక్ష్మీ ్మ ,మహిళలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు పదోన్నతులతో బదిలీలు చేపట్టాలి

## -టిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్

రాయికల్ ప్రభాతవార్త:



రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం రాయికల్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులతో కూడిన బదిలీల ప్రక్రియను ఎటువంటి జాప్యం లేకుండా జనాభా లెక్కల అనంతరం జూలై మాసంలో చేపట్టాలనీ డిమాండ్ చేశారు. అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం ద్వారానే విద్యా వ్యవస్థలో మరింత ఉత్సాహంతో పని చేసే వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఖచ్చితంగా ఒక ప్రధానోపాధ్యాయుడి పోస్టును మంజూరు చేయాలి. పరిపాలనాపరమైన ఇబ్బందులు తొలగి, విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే ప్రాథమిక స్థాయి నుండే పటిష్టమైన నాయకత్వం అవసరమని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి పి ఆర్ సి అమలు చేయాలని కోరారు. మే 5న నిర్వహించే జిల్లా కేంద్ర నిరహార దీక్షలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం టి ఆర్ టి ఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా కటకం రమేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లె చిన్నయ్య, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బేతి సాయి కృష్ణ , రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అంగడి రవీందర్, రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్, నాయకులు రాజ్ కిశోర్, రమేష్ , సత్యనారాయణ , నాగభూషణం, సురేష్, మధు మండల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు టి ఆర్ టి ఎఫ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అపెక్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నాయకులను పరామర్శించిన సర్పంచ్‌ల పోరం అధ్యక్షులు రాజగోపాల్ రావు

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ఇటీవల జరిగిన కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్‌లోని అపెక్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న స్థానిక నాయకులను శనివారం సాయంత్రం బీర్పూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజగోపాల్ రావు మరియు ఆయన కుమారుడు అరుణ్ కుమార్ పరామర్శించారు. గత కొద్దిరోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో చిత్రవేడిగూడెం సర్పంచ్ మారుతి, తాళ్ల ధర్మారం మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, కొల్వాయ్ గ్రామ నాయకులు రామకిష్టి గంగాధర్ మరియు ఆయన కుమారుడు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వీరంతా అపెక్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, వారిని వ్యక్తిగతంగా కలిసి రాజగోపాల్‌రావు పరామర్శించారు. వారితో పాటు కుటుంబ సభ్యులను కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ధైర్యం చెబుతూ, త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మపురిలో చోరీ. నగలు,నగదు అపహరణ

ధర్మపురి,ప్రభాతవార్త



ధర్మపురి పట్టణంలోని ఓ వీధిలో తాళం వేసి ఉన్న ఇంట్లోకి గుర్తు తెలియని దుండగులు చొరబడి నగలు, నగదును ఎత్తుకెళ్లారు. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురికి చెందిన రాపర్తి ప్రభాకర్ రెండు రోజుల క్రితం తమ ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్ళాడు. ఇంటికి వేసిన తాళం పగిలి ఉన్నట్టు ప్రభాకర్ బంధువులు ఆదివారం గమనించి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే హైదరాబాద్ నుంచి ధర్మపురి చేరుకున్న ప్రభాకర్ తన ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో దాచిన 1/4 తులం బంగారు నగలు, 17 తులాల వెండి ఆభరణాలు, రూ.4500 నగదును దుండగులు ఎత్తుకెళ్లినట్టు గుర్తించాడు. దాంతో చోరీ జరిగినట్టు పోలీసులకు సమాచారం ఇవ్వగా, ధర్మపురి ఎస్సై మహేష్ సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడి నుండి వివరాలు అడిగి తెలుసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నృసింహాలయంలో సహస్ర కలిశాభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న స్వామివారి నవ రాత్రోత్సవాల్లో భాగంగా ఆది వారం స్వామివారికి అర్చ కులు,వేద పండితులు సహస్ర కలశాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో పూర్ణాహుతి,పురుష సూక్త,శ్రీ సూక్త, సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం పంచోపనిషత్తులతో సహస్ర కళశాభిషేకాన్ని నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రిటికల్ కేర్ ఆసుపత్రిలు సిబ్బంది నిర్లక్ష్యం

### జగిత్యాలలో వైద్యం మృగ్యం

### రక్తస్రావంతో వెళ్లిన వ్యక్తికి ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆసుపత్రిలో మానవత్వం మంటగలిసింది. గాయాలతో రక్తం కారుతుందని పడాల దేవేందర్ అనే వ్యక్తి ఆదివారం చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లగా, సిబ్బంది పట్టించుకోలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గాయాలతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చిన పడాల దేవేందర్ కు రక్తస్రావం అవుతుందని కనీసం కాటన్ అయినా పెట్టమని సిబ్బందిని కుటుంబ సభ్యులు కోరారు. అయితే సిబ్బంది గట్టిగా







కేకలు వేస్తూ "ఇక్కడ ఏమీ లేవు, తీసుకెళ్లండని దురుసుగా ప్రవర్తించారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

### డీఎంహెచ్ఓకి ఫోన్ చేస్తాననగానే హడావుడి

విషయం తీవ్రత గ్రహించిన పడాల దేవేందర్ కూతురు ఆమె వైద్య ఆరోగ్య శాఖలో ఏఎన్ఎం గా పనిచేస్తున్నానని చెప్పిన సిబ్బంది పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తుదకు చేసేదేమిలేక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఫోన్ చేస్తానని హెచ్చరించడంతో సిబ్బందిలో కదలిక వచ్చింది. వెంటనే ఒకరు వచ్చి కాటన్ పెట్టి, ఇంజక్షన్ ఇచ్చి ఆసుపత్రినుండి "వెళ్లిపొమ్మని" చెప్పారని పేషెంట్ తెలిపారు. క్రిటికల్ కేర్ అని బోర్డు పెట్టుకుని, అత్యవసర సమయంలో కనీస వైద్యం అందించకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. పేషెంట్ పరిస్థితి విషమిస్తే ఎవరిది బాధ్యత అని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే విచారణ జరిపి, బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## గీత కార్మికుడు మృతి

### -అంత్యక్రియలో పాల్గొన్న సర్పంచ్ శ్రీధర్ గౌడ్

మానకొండూర్/ ప్రభాతవార్త :



మండలంలోని మద్దికుంట గ్రామంలో బండి మునీందర్ గౌడ్ (51) అనే గీత కార్మికుడు ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి జారీ కింద పడటంతో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మునీందర్ గౌడ్ వృత్తిరీత్యా ప్రతిరోజు లాగానే శనివారం తాటి చెట్టు పైకి ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకుజారి కిందపడ్డాడు. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తక్షణమే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య రేణుక, కుమారుడు ఉన్నారు. అంత్యక్రియల్లో గ్రామ సర్పంచ్ శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. నిరుపేద గీత కార్మిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్, గ్రామస్తులు కోరుతున్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన గాలిపెల్లి శ్రావణ్ కుమార్ (36) అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లింగాపూర్ గ్రామానికి చెందిన గాలి పెల్లి శ్రావణ్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసు కుంటూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. గత కొద్ది మాసాలుగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతు మన స్తాపాన్ని గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా స్థానికులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందిన అనంతరం ఇంటికి వచ్చిన శ్రావణ కు శనివారం రాత్రి భరించలేని కడుపునొప్పి రావడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శ్రావణ్ కుమార్ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. తండ్రి మృతితో కుటుంబం రోడ్డున పడిందని కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ సమ్మక్క, గ్రామస్తులు కోరుతున్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ శ్రీలత తెలిపారు.

## పెళ్లి వేడుకలో విషాదం

### -బావిలో మునిగి బాలుడు మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త:

వివాహ వేడుకకు హాజరై స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లిన బాలుడు ప్రమాదవశాత్తు బావిలో మునిగి మృతి చెందిన ఘటన మండలంలోని లోత్తునూరు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బుగ్గారం మండలంలోని బీర్సాని గ్రామానికి చెందిన కాంపెల్లి రితేష్(13) గొల్లపల్లి మండలంలోని లోత్తునూరు గ్రామంలో జరుగుతున్న వివాహ వేడుకకు హాజరయ్యాడు. ఆదివారం మధ్యాహ్నం తోటి స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని బావిలో ఈత కొట్టడానికి వెళ్లగా, ప్రమాదవశాత్తు మునిగి మరణించాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాద నెలకొంది. మృతుడి తల్లి మానస ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

తంగళ్ళపల్లి ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకు న్నాడు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన తెంబరవేణి శ్యాం అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతునికి భార్య లావణ్య, కూతురు హరిప్రియ ఉన్నారు. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

భీమారం, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తి పారవశ్యంతో సంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ పుణ్య కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .మహోత్సవం సందర్భంగా ఆలయ పరిసరాలు మంగళ వాద్యాలతో మార్మోగి, వేద మంత్రాల మధ్య స్వామి వారి కల్యాణం వైభవంగా జరిగింది. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి దివ్య దర్శనం పొందారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. అలాగే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు సనాతన సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో భక్తులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### ఏకీన్‌పూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ అంజిరెడ్డి

కోరుట్ల, ప్రభాత వార్త



రైతులు తాము పండించిన ప్రతి గింజను ప్రభుత్వ కొనుగోలుకేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుజువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని 6వ వార్డు ఏకీన్‌పూర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.. రైతుసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందనితెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్మినష్టపోవద్దని సూచించారు. మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటిఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, నాణ్యతా ప్రమాణాలు పాటించిధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ శిరీష శేఖర్ రెడ్డి, పాక్స్ సీఈఓ మొహమ్మద్ తాజుద్దీన్ బాబా పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభంపట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాక్స్ సిబ్బంది, పలువురుకాంగ్రెస్ నాయకులు, స్థానిక రైతులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రేణుక ఎల్లమ్మ బోనాలు

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో గౌడ కుల సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ మారు పట్నాల పండుగ ఆధ్యాత్మిక వాతావరణంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామంలో భక్తి, ఉత్సాహం, సంప్రదాయాల సమ్మేళనం స్పష్టంగా కనిపించింది. పండుగలో భాగంగా ఆదివారం రోజున గౌడ కులస్తుల ప్రతి ఇంటి నుంచి ఒక బోనం చొప్పున తీసుకువచ్చి శ్రీ రేణుక ఎల్లమ్మకు సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో, తలపై బోనాలు మోసుకుంటూ ఊరంతా ఊరేగింపుగా వెళ్లడం గ్రామీణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించింది. డప్పు వాయిద్యాలు, డీజే చప్పుళ్లు కలగలిపి భక్తి పరవశాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి. ఈ పండుగ గౌడ సమాజంలో ఐక్యతకు ప్రతీకగా నిలుస్తూ, సామూహికంగా దేవతకు భక్తి చాటుకునే వేదికగా మారింది. ప్రతి ఇంటి భాగస్వామ్యం ద్వారా గ్రామస్థుల మధ్య అనుబంధం బలపడినట్లు కనిపించింది. యువత, మహిళలు, పెద్దలు అన్న తేడా లేకుండా అందరూ పాల్గొనడం పండుగకు మరింత వైభవాన్ని తీసుకొచ్చింది. శ్రీ రేణుక ఎల్లమ్మ పట్ల ఉన్న భక్తి, గ్రామీణ సంప్రదాయాల పరిరక్షణలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మారు పట్నాల పండుగ ద్వారా పూర్వీకుల ఆచారాలను కొనసాగిస్తూ కొత్త తరాలకు వాటి ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్స్ఫూర్తితో మొక్క నాటిన సుశాంత్

మేడిపల్లి ప్రభాత వార్త



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా చాలెంజ్ స్ఫూర్తితో మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన నాంపల్లి సుశాంత్ తన పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మొక్కను నాటారు.ఈ సందర్భంగా సుశాంత్ మాట్లాడుతూ"నా పుట్టినరోజును ఒక ప్రత్యేకమైన అర్థంతో జరుపుకున్నాను. ఇటీవల చాలా మంది తమ పుట్టినరోజులను మొక్కలు నాటి జరుపుకుంటున్నారని గమనించి, ఆ ఆలోచనను నా నాన్నతో పంచుకున్నాను. వెంటనే మా నాన్న నాతో కలిసి మొక్కను నాటించడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.ఇకపై ప్రతి పుట్టినరోజు సందర్భంగా నేను, నా కుటుంబంతో కలిసి తప్పకుండా మొక్కలు నాటుతాను అని ప్రతిజ్ఞ చేస్తున్నాను" అని తెలిపారు.నా స్నేహితులు కూడా వారి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటాలని సూచించారు ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన గ్రీన్ ఇండియా చాలెంజ్ ఫౌండర్, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపెల్లి సంతోష్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ అధ్యక్షులు గోపి, కో ఆర్డినేటర్ నందు, ఉప సర్పంచ్ జలంధర్, బక్క శెట్టి రాజిరెడ్డి లచ్చన్న, రాజేశ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.





## విశ్వ శ్రేయస్సు కోరేదే సనాతన ధర్మం

### బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమారశాస్త్రి

### మహిళల సామూహిక కుంకుమార్చనలు

### ఘనంగా వాసవి జయంతి వేడుకలు

కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త



విశ్వంలోని సర్వ జీవుల శ్రేయస్సు కోరేదే మన సనాతన ధర్మమని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు పురాణ ప్రవర బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి పేర్కొన్నారు. వాసవి మాత జయంతి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అర్చకులు పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో వాసవిమాత మూల విరాట్టు, ఉత్సవ మూర్తికి ప్రత్యేక అభిషేక అర్చనలతో పాటూ మహిళల సామూహిక కుంకుమార్చనలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి మాట్లాడుతూ మేము, మా వర్గం మాత్రమే బాగుండాలి, అనే తత్వం కాకుండా ఖిసర్వేజనా సు ఖినోభవంతుఖి అనే సర్వ మానవ శ్రేయస్సును కోరేది కేవలం సనాతన హిందూ ధర్మమేనని పేర్కొన్నారు. ప్రాచీన కాలం నుండి దేవాలయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు వంటి ధార్మిక కార్యక్రమాల్లో ఆర్యవైశ్యుల త్యాగనిరతి, దానగుణం గొప్పదని అభివర్ణించారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్, మంచాల జగన్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద, మధ్యతరగతి ప్రజల కలల సాకరం కాంగ్రెస్ తోనే సాధ్యం

కోరుట్ల, రూరల్, ప్రభాత వార్త

కోరుట్ల మండలం గుమ్మాపూర్ గ్రామంలో ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. .ఈ సందర్భంగా లబ్ధిదారుడు మంద రంజిత్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ ఏర్పడ్డాక పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కల సాకరం ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమవుతుందని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు అందజేస్తామని ప్రొసీడింగ్స్ తీసుకున్నవారు తొందరగా ఇల్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డ వెంకటేష్ గౌడ్, నియోజవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ అరుణ్ రావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగని శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు



## నిత్యాన్నదాన సత్రం కు రూ, లక్ష విరాళం అందించిన భక్తుడు

మల్యాల /ప్రభాత వార్త

రామక పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రానికి ఆదివారం హనుమకొండ కు చెందిన విక్రమ్ కుమార్ కీర్తన దంపతులు రూ,1 లక్ష విరాళాన్ని అందజేశారు, విరాళాన్ని ఈ మేరకు



ఆలయ అసిస్టెంట్ ఈవో హరి హరినాథ్ కు అందజేసి సంబంధించిన రసీదును పొందారు, అనంతరం దాతలకు ఆలయంలో శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శేష వస్త్రం కప్పి తీర్థప్రసాదాలు తో అర్చకులు ఆశీర్వచనం అందజేశారు, కార్యక్రమంలో ఆలయ సూపరిడెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు,

# నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భవేశ్ మిశ్రా

### నూతన కలెక్టర్‌కు వివిధ శాఖల జిల్లా అధికారులు స్వాగతం

నిర్మల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్, 26, ప్రభాతవార్త:







నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా భవేశ్ మిశ్రా ఆదివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన నూతన కలెక్టర్‌కు పూర్వపు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్‌లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పూలమొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ భవేశ్ మిశ్రా జిల్లా అధికారులతో సమావేశమై జిల్లాలోని పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసేలా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, జిల్లా అధికారులు జీవరత్నం, డా. రాజేందర్, శ్రీనివాస్, నరసింహ రెడ్డి, దయానంద్, భోజన్న, సుధాకర్, విజయలక్ష్మి, రమణ, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జన గణనలో భాగంగా స్వీయ గణన ప్రారంభం

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:



జనగణన2027లో భాగంగా ఆదివారం రోజున స్వీయ గణన ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జనగణన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన గణనను 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, 2వ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని, ఇందు కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన జరగనున్న నేపథ్యంలో ఆదివారం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, తాను వివరాలను పోర్టల్ లో నమోదు చేశానని, జిల్లాలో దాదాపు 1 వేయి మంది తమ వివరాలను నమోదు చేశారని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గణన అధికారులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా స్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. మే 10వ తేదీ వరకు ఆన్ లైన్‌లో స్వీయ గణన చేసుకోవచ్చని, ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నెంబర్ వినియోగించాలని, ఇండ్ల గణనకు సంబంధించి 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి రివ్యూ ద్వారా పరిశీలించుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలు నింపిన తరువాత సబ్మిట్ చేయడంతో హెచ్ అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల సంఖ్యతో ఐ.డి. వస్తుందని, ఈ సంఖ్యను నమోదు చేసి భద్రపరచుకోవాలని తెలిపారు. మే 11వ తేదీ నుండి ఇండ్ల గణన అధికారులు కార్యక్రమంలో భాగంగా ఇంటికి వచ్చినప్పుడు ఈ నెంబర్ ను అందించాలని తెలిపారు. ఆ సమయంలో ఏమైనా మార్పులు ఉన్నట్ల యితే ఎన్యుమరేటర్ ద్వారా సవరించుకోవచ్చని తెలిపారు. జన గణన కొరకు అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత శిబిరానికి భారీ స్పందన

గోదావరి ఖని, ప్రభాత వార్త:




రామగుండం మండలం జనగామ గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరం ప్రజల నుంచి విశేష స్పందన పొందింది. శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో, 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామని రమేష్ సమన్వయంతో ఈ శిబిరం విజయవంతంగా జరిగింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిన శిబిరానికి పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు హాజరై సేవలను వినియోగించుకున్నారు. శిబిరంలో నిపుణులైన దంత వైద్యులు రోగులను పరీక్షించి పలు సేవలను ఉచితంగా అందించారు. ఎండీఎస్ వైద్యుల కన్సల్టేషన్‌తో పాటు డిజిటల్ ఓపీజీ ఎక్స్‌రేలు నిర్వహించారు. అవసరమైన వారికి పళ్ల తొలగింపు, సిమెంట్ ఫిల్లింగ్, టీత్ స్కేలింగ్ వంటి చికిత్సలు అందించారు. చికిత్స అనంతరం రోగులకు అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోకల శ్యామని రమేష్‌తో పాటు స్థానిక నాయకులు ప్రశాంత్, బొడ్డు మహేందర్, జువ్వాడి మాధవరావు, అరెల్లి రవితేజ, జనగామ సంతోష్, సిద్ధ తిరుపతి, జనగామ బద్రి, భీమా సాగర్, ముత్యాల రమేష్, అక్కపాక కుమార్, మేకల సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు డా. సుమలత, ప్రతినిధులు సునీల్, ప్రశాంత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో సామూహిక శ్రీ సత్య నారాయణ స్వామి వ్రతా లను ఘనంగా నిర్వహిం చారు. జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంపులో గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం నిర్వహి స్తున్న వాల్మీకి ఆవాసంలో ప్రతి సంవత్సరం వేసవి సెలవుల అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహిస్తారు. విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన వ్యక్తులు ఈ వ్రతాలలో పాల్గొంటారు. సమాజంలో ఐక్యతను, సమరసత భావాన్ని పెంపొందించి, సనాతన సాంప్రదాయాలను, ఆచారాలను భావితరాలకు అందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తుందన్నారు. మన పెద్దలు మనకు అందించిన అనేక శ్రేష్ఠ భావాలలో పండుగలు, వ్రతాలు ముఖ్యమైనవన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 జంటలు వ్రతాలలో పాల్గొన్నారు. అనంతరం సామూహిక అన్న ప్రసాద వితరణ జరిగింది. మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, ఆర్ఎస్ఎస్ విభాగ సంఘచాలక్ డాక్టర్ భీమనాథుని శంకర్, ఆవాస కమిటీ అధ్యక్షులు జీడిగే పురుషోత్తం, మదన్మోహన్, మధుకర్, శ్రీనివాస్, సురేష్, అశోక్ రావు, సత్యం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## భీమన్న సేవలో ప్రముఖుల పూజలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ప్రసిద్ధ ప్రవచన కర్త బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, అమెరికాలోని న్యూజెర్సీలో శివ విష్ణు ఆలయం నిర్మాణంలో సేవలందించిన రఘు శర్మ, ప్రధాన మంత్రి సలహాదారుగా ఉన్న ఆదిత్య దీక్షిత్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం స్వామివారి మండపంలో ఆలయ వేదోక్త ఆశీర్వచనం అందించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ ఉన్నారు.

## పెళ్లి వేడుకలో మానవత్వం చాటిన నాంపల్లి ఫౌండేషన్

### 10 వేల సాయంతో పేదింట ఆనందం నింపిన అధ్యక్షులు

### విద్య, వైద్యం, పెళ్లిళ్లకు చేయూతనిస్తున్న సర్పంచ్ సంపత్

### కళ్యాణ కానుకతో కన్నీళ్లు తుడిచిన ఫౌండేషన్

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో ఆదివారం నిరుపేద గౌడ కుటుంబానికి నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ అండగా నిలిచింది. గ్రామానికి చెందిన అడ్డగుంట స్వరూప రాజు గౌడ్ కుమార్తె వివాహ వేడుకకు ఫౌండే షన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి హాజరై మానవత్వాన్ని చాటుకున్నారు. పెళ్లి సందర్భంగా ఆ కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఉదారతను ప్రదర్శించారు. ఈ సహాయం నిరుపేద కుటుంబానికి పెద్ద ఊరటనిచ్చిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపెల్లి సంపత్ కుమార్ ప్రత్యేకంగా పాల్గొని ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామంలోని పేద కుటుంబాలకు ఇలాంటి సహాయం ఎంతో అవసరమని స్వామి ఈ సందర్భంగా తెలిపారు. నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ గత కొంతకాలంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతోంది. విద్య, వైద్యం, పెళ్లిళ్లకు ఆర్థిక చేయూత అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి, పేదల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని ఫౌండేషన్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంతో తెలుకుంట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఫౌండేషన్ చొరవను గ్రామ ప్రజలంతా అభినందిస్తున్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

పెంచికల్ పేట్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :

వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పెంచికల్ పేట్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గుర్తింపుకు కృషిచేసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ వాసవి మాత జయంతికి రాష్ట్ర పండుగ హోదా కల్పించడంతో ఆర్యవైశ్యుల దీర్ఘకాల డిమాండ్ నెరవేరినట్లైనని తెలిపారు. నిర్ణయం సమాజానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళా సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాత జయంతిని ప్రకటించడం హర్షనీయం

### మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ లింబాద్రి



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా వాసవి మాత జయంతిని ప్రకటించడం సంతోష దాయకమని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని ప్రకటించిన నేపథ్యంలో ఆనందోత్సాహాల మధ్య రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు, మైలారపు రాంబాబు, ఓంకార్ నవీన్, అలాగే 3వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేష్, 10వ వార్డు కౌన్సిలర్ మునుగొండ నరేష్, 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస మహేష్ యాదవ్, 20వ వార్డు కౌన్సిలర్ మసూల ప్రవీణ్, 21వ వార్డు కౌన్సిలర్ అజీమ్, నాయకులు గజం రవికాంత్, రైసోద్దిన్, ఆర్య వైశ్య సంఘ నాయకులు చాడ సురేష్, కోట కిరణ్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు

## రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

### టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకురాలు గుండేటి ప్రీతి.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర సేన(టీఆర్ఎస్) అధికారంలోకి రావడం ఖాయమని, పార్టీ అధ్యక్షురాలు కవిత రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి పదవీ చేపట్టడం జరుగుతుందని టీఆర్ఎస్ నియోజకవర్గ నాయకురాలు గుండేటి ప్రీతి అన్నారు.పట్టణంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో కోరుట్ల నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకురాలు గుండేటి ప్రీతి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న కోట్లాది ప్రజలకు తల్లిగా కల్వకుంట్ల కవిత పరిపాలన సాగించనున్నారని,కవితక్కకు మద్దతుగా మహిళలు, యువకులు, విద్యార్థులు, మేధావులు,కవులు, కళాకారులు,పండితులు టిఆర్ఎస్ లో చేరి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు.తెలంగాణ రాష్ట్ర సేన అధికారంలోకి రాగానే ఉచిత విద్య వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కవితక్క పార్టీ ప్రకటనతో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలలో గుబులు మొదలైందని,వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయ దుందుబి మ్రోగించనుందని, తెలంగాణ రాష్ట్ర తొలి మహిళ ముఖ్యమంత్రిగా చరిత్ర పుటల్లో నిలవనున్నారని అన్నారు.

## పేద ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ ఇల్లు

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల సొంతింటి కల అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువాడి కృష్ణారావు పేర్కొన్నారు. ఇటీవల ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న ఓ కుటుంబం గృహప్రవేశ కార్యక్రమం మెట్‌పల్లి పట్టణ అనుబంధ గ్రామమైన ఆరాపేటలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొని గృహప్రవేశం చేసిన దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన దంపతులను నూతన వస్త్రాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాల వల్ల పేద కుటుంబాలకు స్వంత ఇల్లు కల సాకారం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, వార్డ్ కౌన్సిలర్ దివ్య ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ గ్రేటర్ సేవలు అభినందనీయం

### మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి




**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** వాసవి క్లబ్ గ్రేటర్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో ఆదివారం వాసవి మాత జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆసుపత్రి వార్డులను సందర్శించి రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రతి రోగికి పండ్లు, బ్రెడ్ అందజేసి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, సమాజంలో బలహీన వర్గాలకు సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వాసవి మాత చూపిన మార్గంలో వాసవి క్లబ్ లీడర్ సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అవసరమైన సౌకర్యాలు అందేలా మున్సిపాలిటీ తరఫున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, స్థానిక కౌన్సిలర్లు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. వాసవి క్లబ్ గ్రేటర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సేవా భావాన్ని పెంపొందిస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కొండూరి రాజేష్, కార్యదర్శి గుండా శివ, కోశాధికారి కోటగిరి సంతోష్, మాజీ అధ్యక్షుడు కోట కిరణ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది, వాసవి క్లబ్ సభ్యులు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ డిమాండ్.

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో గతంలో మక్కల కొనుగోలు కేంద్రం ఉండేది ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రం లేనందున రైతులు ఆవేదనకు గురి కావడంతో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కార్యాలయాల వద్ద రోడ్డుపై బైఠాయించడంతో కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఓదెల మండల కేంద్రంలో రైతులు పండించిన మక్కలను కొనుగోలు చేసేందుకు మార్క్ ఫేడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ప్రస్తుత ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం లో ఎమ్మెల్యే మరిచారని మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించకుండా కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రైతులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా ఓదెల మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేస్తూ లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల అందరితో కలిసి ఆందోళనకు చేపడుతామని వారన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్ బి ఆర్ ఎస్ నాయకులు బోడకుంట మహేందర్ మల్లన్న కమిటీ మాజీ డైరెక్టర్ చింతం వెంకటస్వామి రైతులు తదితరులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి వార్త

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు.మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ప్యాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ చేపూరి సుమలత జీవన్ రెడ్డి తో కలిసి ఆదివారం ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులు పండించిన దాన్యనానికి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో ఉప సర్పంచ్ పిల్లి చిన్న మల్లేష్, సిఈవో తాజోద్దీన్ బాబా,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్ర పటానికి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం

మల్లాపూర్, ప్రభాతవార్త:



ఆర్య వైష్యుల ఆరాధ్య దేవత వాసవి మాత జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ల చిత్ర పఠాలకు ఆదివారం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈసందర్భంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు, మల్లాపూర్ మాజి జడ్పీటీసీ జలపతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆర్య వైష్యుల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు.అలాగే మల్లాపూర్ వాసవి మాత ఆలయంలో వాసవి మాత అమ్మ వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అమ్మవారి ఆలయం లో వాసవి మాత విగ్రహంకు అభిషేకం, అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్య క్రమలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు అశ్విన్ కుమార్, మల్లాపూర్ ఉప సర్పంచ్ సోమరెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఆనంద్ గౌడ్,మల్లయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలి

**చందుర్తి ప్రభాతవార్త** జనగణన 2027 స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలని తాసిల్దార్ లగిశెట్టి భూపతి అన్నారు. ఆదివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బంది, సర్పంచులతో కలిసి స్వీయ గణన చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుండి మే 10వ తేదీ వరకు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సర్వేకు వచ్చే వారికి సహకరించాలని సమాచారం పూర్తిగా భద్రంగా ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత, ఆర్ఐ,మహేందర్, రెవిన్యూ సిబ్బంది,సర్పంచ్ మరాటి మల్లిక్ తదితరులు ఉన్నారు.

# సిరిసిల్ల వార్త

## ప్రజా పాలనలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల పట్టణం చంద్రంపేట 12 వార్డుకు చెందిన నిరుపేద కత్తెర పాక లత కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు కు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు భూమి పూజ చేసి నిర్వహించారు. ఈ సందర్భంగాసూర దేవరాజు మాట్లాడుతూ పేదలకు ఇల్లు నిర్మించాలని ఉద్దేశంతో ఇల్లు లేని ప్రతి పేదవాడికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం నింపాలని ఉద్దేశంతో ఇల్లు లేని ప్రతి పేదవాడికి రెండో విడతలో మంజూరు చేస్తామని తెలిపారు. పేదల



గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి 200 కరెంట్ బిల్లు ఉచితం, పేదలకు సన్న బియ్యం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నూనె శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుడిశెట్టి బాలరాజు కత్తెరపాక ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు నర్మెట సురేష్ నర్మెట పెద్ద శంకర్ తడగొండ స్వామి తదితరులు పాల్గొన్నారు

## స్వీయ గణనలో ప్రతి ఒక్కరి నమోదు అవశ్యం

**ఇల్లంతకుంట ప్రభాతవార్త :**

స్వీయ గణనలో ప్రతి ఒక్కరు వివరాలను నమోదు చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ రాచకట్ల సురేష్ తెలిపారు.జనగణన-2027లో భాగంగా ఆదివారం ఆయా గ్రామాల్లో స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరు జనగణనలో భాగంగా తమ కుటుంబ సభ్యుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని,సరైన సమాచారం అందించడం ద్వారా సమగ్ర గణాంకాలు అందుబాటులోకి వస్తాయని



తెలిపారు.జనగణన విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు చురుకుగా పాల్గొని బాధ్యతగా వివరాలు నమోదు చేసుకోవలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఆర్ ఐ సంతోష్, పరమేశ్వర్ తదితరులు ఉన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శ్రీ వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, సీపీఓ శ్రీనివాసాచారి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి స్వప్న , ఆర్యవైశ్య సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని జిల్లా పౌరసరఫరాల అధికారి బుచ్చిబాబు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ రబీ 202526 సేజన్ లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించుకొని ధాన్యం తరలింపు సజావుగా జరుగుతుందన్నారు. ఆన్లైన్ సిస్టంతో రియల్ ఏంటి డాటా తో ధాన్యం తరలింపు మిల్లులకు ఇబ్బందులు లేకుండా దిగుమతి చేసుకోవడం జరుగుతుందన్నారు. 48 కొనుగులు కేంద్రాల నుండి 2440.300 మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలలో కొత్తగా ఆన్ లైన్ సిస్టం తో రియల్ టైం డేటా ఎంట్రీ లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు

## ప్రపంచ స్థాయి బోధనా అధ్యయనములో మండల ఉపాధ్యాయుడు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ఫిన్లాండ్ లో జరిగిన 5 రోజుల అంతర్జాతీయ ఉపాధ్యాయుల ఎక్స్పోజర్ విజిట్ కార్యక్రమంలో మండల కేంద్రములో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు వుడుత మహేశ్చంద్ర పాల్గొన్నట్లు ఆయన ఆదివారం తెలిపారు.ప్రపంచ అగ్రస్థానంలోనిలిచిన ఫిన్లాండ్ బోధనా వ్యవస్థ రహస్యాలను, విద్యార్థుల కేంద్రీకృత బోధనా పద్ధతులు, బోధకుల శిక్షణ విధానాలు,పాఠశాల విద్య,వృత్తి శిక్షణ వ్యవస్థలను అధ్యయనం చేశామన్నారు.అనేక విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల కనుగుణంగా బోధన పద్ధతులు ఆకర్షణగా నిలిచాయని మహేశంద్ర సూచించారు

## అనంతగిరిలో హిందూ సమ్మేళనం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**





మండలములోని అనంతగిరిలో ఆదివారం సాయంత్రం హిందూ సమ్మేళ నము జరిగింది.స మ్మేళనానికి బోయిని పల్లి ఆశ్రమ ముక్తానంద స్వామి అతిథులుగా పాల్గొ న్నారు.అనంతరం స్వామీజీ మా ట్లాడుతూ హిందూ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలోపెద్దలింగాపూర్ ఉప మండల అధ్యక్షుడు పందుగ లక్ష్మణ్,సర్పంచులు అరుకాల నవీన్,గొడుగు విఠల్,వంచ చంద్రారెడ్డి,కరీంనగర్ విభాగ్ కార్యనిర్వాహణ ఆర్ ఎస్ ఎస్ ప్రధాన వక్త పాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇండ్లని, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్ల లబ్ది చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందన్నారు. ఇల్లు రాని వారికి రెండో విడతలో భాగంగా సిరిసిల్ల నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కానున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వము అమలు చేస్తుందని అన్నారు. నూతనంగా గృహప్రవేశం చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పక్షాన సారె చీరల ను కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, ఏఎంసి డైరెక్టర్ ఆజం, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుర్రం రాజు గౌడ్, సీనియర్ నాయకులు ఎలుక రాజు, చింతల అనిల్ కుమార్, పెద్దూరు దేవయ్య, కాజా, ఎదుల్, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు మాడుగుల మానస, మోనిక, స్వప్న లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## దేవాలయ ఆవరణలో హైమాస్ లైట్ బిగింపు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని రేపాక రజక కులస్తుల దైవం మడేలేశ్వర ఆలయం ఆవరణలో ఆదివారం హైమాస్ లైట్ ను బిగించారు.స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కృషితో సర్పంచ్ కాత మల్లేశం ఆదివారం ఏర్పాటు చేశారు. దాదాపు లక్ష రూపాయల వ్యయముతో రజక కులస్తుల కోరిక మేరకు సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ మహేష్,వార్డు సభ్యులు రాచకొండ సతీష్,కూన తిరుపతి, కొంకటి మమత,యాదగిరి, రొండ్ల శ్రీనివాస్ రెడ్డి,ఎం డి పాషా,రజక కులస్తులు అంతగిరి కనుకయ్య, జెల్ల శ్రీనివాస్, అంతగిరి లక్ష్మి రాజం,తడుకపెల్లి పోచయ్య,లచ్చయ్య, లింగం పెల్లి శేఖర్, అంతగిరి అనిల్,కనుకయ్య,రాజు,దిలీప్ ఉన్నారు.

## స్వీయ గణన లో ప్రతి ఒక్కరూ వివరాలను నమోదు చేసుకోవాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



స్వీయ గణనలో ప్రతి ఒక్కరు వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే తెలిపారు.జనగణన-2027లో భాగంగా ఆదివారం జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అందరూ జనగణనలో భాగంగా తమ కుటుంబ సభ్యుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని, సరైన సమాచారం అందించడం ద్వారా సమగ్ర గణాంకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.జనగణన విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు చురుకుగా పాల్గొని బాధ్యతగా వివరాలు నమోదు చేసుకోవలని పిలుపునిచ్చారు

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బిగితే శ్రీ వాసవి మాత చిత్ర పటానికి పుష్పమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ యాదగిరి, ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఎస్.ఐ సాయి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశాలు

**ముస్తాబాద్ ప్రభాత వార్త**



:ఇందిరమ్మ ఇండ్లకు మండలములో ఆదివారం రోజు నుంచు శ్రీదేవి,ఈశ్వర్ ల ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశము చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎళ్ల బాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు,బొమ్మెన ఆంజనేయులు,మండల ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు తాళ్ళ విజయ్ రెడ్డి, ఉచ్చిడి బాల్రెడ్డి, ఏదునూరి భాను చందర్,భాను,గజ్జెల దేవరాజు,వాతపు మోళి, సుంచు రాజు,తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో ఘనంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ జయంతి వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:





జిల్లా కేంద్రంలో రాంబజార్లో కొలువై ఉన్న, ఆర్యవైశ్యులకు అత్యంత పవిత్రమైన, ముఖ్యమైన పండగ అయిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మందిరంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోచమ్మ ఆలయం నుండి వాసవిమాత కన్యక పరమేశ్వరి మాతను ఆలయానికి పల్లకిలో తీసుకొచ్చే కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు శ్రీ లోకమాత పోచమ్మ తల్లి దేవాలయం నుండిప్రారంభమై ఊరేగింపు టవర్ సర్కిల్ మీదుగారాంబజార్లోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంవరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో భక్తులుపెద్దఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాత జయంతి ప్రభుత్వ పరంగా నిర్వహించడం హర్షణీయం వైశ్య సంఘం అభివృద్ధి కి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయటం జరిగింది, పట్టణంలో అన్ని కుల సంఘాల భవనాలకు నిధులను మంజూరు చేయటం జరిగింది అని అన్నారు. వాసవి మాత దయ తో అన్ని వర్గాల ప్రజలు సుఖ శాంతులతోఉండాలని ఆకాంక్షించారు. జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి. ఎస్. లత మాట్లాడుతూజగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వాసవీ మాత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి. ఎస్. లత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాసవీ మాత జయంతి సందర్భంగా ధర్మం, అహింస, సమానత్వం వంటి మహోన్నత విలువలను ప్రపంచానికి తెలియజేసిన వాసవీ మాత ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. వాసవీ మాత చూపించిన సత్య మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించాలని కోరారు. సాయంత్రం పూట పురవీధుల్లో వాసవి మాత కన్యక పరమేశ్వరి అమ్మవారిని ఊరేగింపు చేశారు. ఈ ఊరేగింపులో ఆర్యవైశ్య సంఘం సభ్యులు వాడకట్టు అధ్యక్షులు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, వైశ్య సంఘం అధ్యక్షుడు వూటురి నవీన్, ప్రధాన కార్యదర్శి బోడ్ల జగదీష్, కోశాధికారి శ్రీనివాస్ ఆలయ చైర్మెన్ రాజేందర్, ఏఎంసీ డైరెక్టర్ రమేష్, అరవింద్, సంతోష్, సునీల్, వైశ్య సంఘం సభ్యులు, వాసవి మాత భక్తులు, వాడకట్టు సంఘాలుతదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వాసవి మాత జయంతి వేడుకలు

## -పాల్గొన్న ఆర్య వైశ్య సంఘ నాయకులు యాసాల మల్లికార్జున్ దంపతులు

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండలం లో పెంబట్ల గ్రామం ఆదివారం రోజున వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా 102 ఆర్యవైశ్య గోత్ర సంభాలతో నిర్మితమ వుతున్న వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో (108) అష్టోత్తర శత కలశములతో అభిషేకము, పంచామృత అభిషేకాలు అర్చన ,వాసవి మాత పారాయణం మొదలగు కార్యక్రమాలతో అంగరంగ వైభవముగా ఘనముగా వేడుకలు మండల ఆర్యవైశ్య సంఘం సారంగాపూర్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం ట్రస్ట్ , ఆర్యవైశ్య ప్రముఖులు నిర్వహించారు వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగల జాబితాలో అధికారికంగా జీవో నెంబర్ 67 ద్వారా చేర్చిన చారిత్రాత్మక నిర్ణయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి , ఇట్టి విషయంలో విశేష కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కల్వ సుజాత గుప్తా ల కి , ఇట్టి విషయంలో సహకారం అందించిన సజగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ స మండల ఆర్యవైశ్య సంఘం సారంగాపూర్ ,బీర్పూర్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం , ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ పెంబట్లతరపున హృదయపూర్వక కృతజ్ఞత అభివందనములు తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో మరియాల రాజన్న , యాసాల మల్లిఖార్జున్ , వావిలాల శేఖర్, మరియాల శ్రీనివాస్, లక్ష్మణ్, గుండ సురేష్ , ఉప్పుగండ్ల గోవర్ధన్ , గణేష్ , గుండ సత్యనారాయణ, జొన్నల సత్యనారాయణ , ఎర్ర జగదీశ్వర్ , ఎర్ర గిరీష్ కుమార్ ,యాంసాని సంతోష్, బోడ్ల కైలాసం, ఆర్యవైశ్య ప్రముఖులు , పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళా సోదరీమణులు, భక్తులు పాల్గొన్నారు

# ఘనంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:



వాల్మీకి ఆవాసం సేవాభారతి అధ్వర్యంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంపులో గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసంలో ప్రతి సంవత్సరం వేసవి సెలవుల అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహిస్తారు. విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన వ్యక్తులు ఈ వ్రతాలలో పాల్గొంటారు. సమాజంలో ఐక్యతను, సమరసత భావాన్ని పెంపొందించి, సనాతన సాంప్రదాయాలను, ఆచారాలను భావితరాలకు అందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మన పెద్దలు మనకు అందించిన అనేక శ్రేష్ఠ భావాలలో పండుగలు, వ్రతాలు ముఖ్యమైనవన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 జంటలు వ్రతాలలో పాల్గొన్నారు. అనంతరం సామూహిక అన్న ప్రసాద వితరణ జరిగింది. మాజీ జెడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్, ఆర్ఎస్ఎస్ విభాగ సంఘచాలక్ డాక్టర్ భీమనాథుని శంకర్, ఆవాస కమిటీ అధ్యక్షులు జీడిగే పురుషోత్తం, మదన్మోహన్, మధుకర్, శ్రీనివాస్, సురేష్, అశోక్ రావు, సత్యం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని, గుట్రాజ్ పల్లె వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గుల్లపేట సర్పంచ్ శంకర్ రెడ్డి, గంగారెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్, మాజీ ఎంపిటిసి సురేందర్ రెడ్డి, స్థానిక గ్రామస్తులు గుట్రాజ్ పల్లె స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, మాజీ సర్పంచ్ బాలముకుందం, సహకార సంఘ సభ్యులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కేంద్రాల ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ప్రజాప్రతినిధులు అధికారులను కోరారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

బీర్ పూర్ ప్రభాత వార్త



రైతు సంక్షేమమే ధ్యేయంగా తుంగూరు గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు మరో ముందడుగు వేశారు. జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా సహకార శాఖాధికారి ఆదేశాల మేరకు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ బీర్పూర్ ఆధ్వర్యంలో తుంగూరు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ధాన్యం విక్రయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో, సర్పంచ్ రాజగోపాల్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సెంటర్ నిర్వాహకులకు తనకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తాము పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకే విక్రయించుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. సకాలంలో కొనుగోళ్లు పూర్తి చేసి రైతులకు సత్వరమే చెల్లింపులు జరిగేలా చూడాలని సహకార సంఘం కార్యదర్శికి మరియు సెంటర్ ఇన్చార్జ్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కందేనకుంట సర్పంచ్ కోమిరే నర్సయ్య, తుంగుర్ ఉప సర్పంచ్ శీలం లింగన్న, వార్డు సభ్యులు దోసారపు శ్రీనివాస్, ఉయ్యాల రాజశేఖర్, ఇంద్రాల తిరుపతి, ఇంద్రాల లక్ష్మి ౖ పరందం, కొండ మమత మహేష్, ఉయ్యాల కిషన్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు:

# ఘనంగా శారద విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల పట్టణంలోని శారదా విద్యా నిలయం పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉల్లాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ కాలం నాటి సహపాఠులు, ఉపాధ్యాయులు, మరియు పాఠశాల యాజమాన్యం అండ్ హెడ్మాస్టర్ పునుగోటి నీరజాకుమారి రంగారావు పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాస కాలంలో పొందిన అనుభ వాలను పంచు కుంటూ, గురువుల మార్గదర్శకత తమ జీవితాల్లో ఎంతగానో ఉపయోగపడిందని పేర్కొన్నారు. దాదాపు 24 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను నిర్వహిస్తూ పరస్పర సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. దీనస్థితిలో మరియు ఆర్థికంగా ప్రాబ్లమ్స్ లో ఉన్న తమ సమాచారం విద్యార్థులకు తమవంతు సహకారం అందించాలని పూర్వ విద్యార్థులు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ సమ్మేళనం స్నేహబంధాలను మరింత బలపరిచే వేదికగా నిలిచిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.




# దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు పునరుద్ధరించాలి

**-ఆల్ ఇండియా క్రిస్టియన్ పెద్దపల్లి కోఆర్డినేటర్ పల్లె శాంతిరాజు**

**-హైదరాబాద్ వైఎంసీఏ హాల్లో ప్రత్యేక సమావేశం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు పునరుద్ధరించాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ పెద్దపల్లి కోఆర్డినేటర్ పల్లె శాంతిరాజు డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ వైఎంసీఏ హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పల్లె శాంతిరాజు పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర ప్రజాస్వామ్య దేశంలో దళిత క్రైస్తవులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల చారిత్రక నేపథ్యం, సామాజిక పరిస్థితులు, ప్రస్తుతం ఎదుర్కొంటున్న వివక్షను వివరించారు. దళితులు శతాబ్దాలుగా సామాజికంగా అణగారిన వర్గాలుగా జీవిస్తూ విద్య, ఆరోగ్యం, ఉపాధికి దూరమయ్యారని, రాజ్యాంగం ద్వారా ఎస్సీ రిజర్వేషన్లు కల్పించడం సామాజిక న్యాయమని తెలిపారు. మత మార్పిడి కారణంగా అదే వర్గానికి చెందిన క్రైస్తవులపై రిజర్వేషన్లు రద్దు చేయడం తీవ్ర అన్యాయమన్నారు. ఏసుక్రీస్తును విశ్వసించినంత మాత్రాన వ్యక్తి సామాజిక స్థితి మారిపోదని, వారి జీవన పరిస్థితులు, ఆర్థిక స్థితి అలాగే ఉంటాయని పేర్కొన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు తొలగించడం రాజ్యాంగంలోని సమానత్వ హక్కులకు విరుద్ధమని విమర్శించారు. 1956లో సిక్కు మతంలోకి మారిన వారికి, 1990లో బౌద్ధ



మతాన్ని స్వీకరించిన ఎస్సీ వర్గాలకు ప్రయోజనాలు కొనసాగించిన విషయాన్ని గుర్తు చేశారు. క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్న మాదిగలు, ఇతర దళిత వర్గాలకు అదే హక్కులు నిరాకరించడం సరైన విధానం కాదన్నారు. దళిత క్రైస్తవులు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యంలో వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వ పథకాల లబ్ధి పొందలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత క్రైస్తవుల అభివృద్ధికి రిజర్వేషన్లే మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, ఏయిసీఎఫ్ ఫౌండర్ గద్దపాటి విజయరాజు, అద్దంకి రంజిత్ ఓఫీర్, బిషపులు, పాస్టర్లు, ప్రొఫెసర్లు, అడ్వకేట్లు, క్రైస్తవ సమాజానికి చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాలకు ముగ్గులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త



మండలంలో మొట్లపల్లి గ్రామంలో ఆదివారం స్థానిక సర్పంచ్ తుల మనోహర్ రావు ఇందిరమ్మ గృహాలకు ముగ్గులు పోశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా గృహాలను మంజూరు చేసిందన్నారు లబ్ధిదారులు అధికారుల సూచన మేరకు ఇంటి నిర్మాణాలను చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు ఇండ్లు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావుకు సర్పంచ్ తుల మనోహర్ రావు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బెజ్జాల సంపత్ గాదర్ల శారదా మొండయ్య పోగుల రమేష్ బెజ్జాల మానస రవి నాయకులు గాదర్ల రాజ్ కుమార్ బుర్ర రవి రామచంద్రం పీక శంకర్ తదితరులు ఉన్నారు

# అల్లాడి అరవింద్ రావు స్మారకార్థం క్రికెట్ లీగ్ ప్రారంభం

లోగోను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ విజయ రమణారావు

**8 జట్లతో సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కీ.శే. అల్లాడి అరవింద్ రావు స్మారకార్థం నిర్వహిస్తున్న సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పోటీల లోగోను ఆవిష్కరించి టోర్నమెంట్‌కు శ్రీకారం చుట్టారు. ముందుగా కీ.శే. అల్లాడి అరవింద్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన క్రీడా ప్రోత్సాహానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రాధాన్యత పెరుగుతుండటం ఆనందకరమని, యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందించడంలో ఇటువంటి లీగ్‌లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులు ఇలాంటి వేదికల ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8



జట్లు పాల్గొంటున్నాయి. సిద్ధ గజా లెవెన్, యంగ్ స్టార్ క్రికెట్ క్లబ్, ఏఆర్ చాలెంజర్స్, మల్లన్న వారియర్స్, సింతల సింగంస్, రాహి కింగ్స్ లెవెన్, సూపర్ స్ట్రైకర్స్, అమ్ములు లెవెన్ గ్యాంగ్స్ ఆఫ్ గ్రౌండ్ జట్లు విజయం కోసం తలపడనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను ఆసక్తికరంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్థానిక యువతకు ప్రతిభను ప్రదర్శించే మంచి వేదికగా ఈ లీగ్ నిలవనుంది. పోటీలలో గెలుపొందిన జట్లకు జూపల్లి సందీప్ రావు మొదటి బహుమతి 1 లక్ష రూపాయలు, రెండవ బహుమతి 50 వేల రూపాయలు అందిస్తూ స్పాన్సర్‌గా వ్యవహరిస్తుండగా, సందీప్, క్రాంతికుమార్ నిర్వాహకులుగా సమన్వయం చేస్తున్నారు. మైదానంలో ప్రేక్షకులకు, క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు, తాగునీరు ఏర్పాట్లు కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, అల్లాడి వెంగళరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఊట్ల వరప్రసాద్, దుగ్యాల సంతోష్ రావు, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, సూర శ్యామ్, కల్లేపల్లి జానీ, రఫిక్, అరుణ్ కుమార్, అమీర్ శెట్టి రాజలింగం, తిరుపతి, ఆవుల శివకృష్ణ, గ్రామ సర్పంచులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశ్వర స్వామి కళ్యాణం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశ్వర స్వామి భక్తోత్సవం (కళ్యాణం) ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం చెరుకు మహేందర్ రెడ్డి పద్మజ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించే స్వామి వారి కల్యాణం పడిదం స్మిత శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వేదపండితులు కృష్ణమాచారి, ఉపేందర్ మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా జరిపించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య హోమ పూజ చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జయదుర్గదేవి ఆలయ వార్షికోత్సవం

చండీయాగంలో పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు

భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం

ఆధ్యాత్మిక వాతావరణంలో భారీగా భక్తుల రాక

**గోదావరిఖని, ప్రభాత వార్త:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని శ్రీ శ్రీ శ్రీ జయదుర్గదేవి ఆలయం 13వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు ప్రత్యేకంగా హాజరై చండీయాగంలో పాల్గొన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారిని విశేషంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం, కుంకుమార్చన, మంగళహారతి, యజ్ఞం వంటి కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో సాగాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు అన్నప్రసాదం అందించి సేవ చేశారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆలయ ప్రాంగణం నిండా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ జెడ్పీటీసీ ఆముల నారాయణ, 55వ డివిజన్ కార్పొరేటర్ కర్క పద్మజ శ్రీనివాస్, కోడి రామకృష్ణ, హరికృష్ణ, బుర్రి వెంకటేష్, కొర్రి ఓదెలు, చింటూ, శ్రవణ్ తదితర బీఆర్ఎస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి

ఓదెల, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది ఆదివారం కావడం వలన రాష్ట్రం నలుమూలల నుండి అలాగే వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో సందడిగా నెలకొంది వచ్చిన భక్తులు శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయం పరిసర ప్రాంతాలలో ఎక్కడ చూసినా భక్తుల సందడి ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఓదెల మల్లన్నను కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లన్న ఆని భక్తులు అంటారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య,ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి తగు ఏర్పాట్లు చేశారు.



# ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

**ఓదెల, ప్రభాతవార్త :** అంధత్వ రహిత సమాజమే లక్ష్యంగా ఓదెలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది ఆదివారం మండల కేంద్రంలో శ్రీ వివేకానంద విద్యాలయం లో ఏర్పాటు చేసిన ఈ శిబిరం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది వందలాది మందిబాధితులు తరలివచ్చారు శిబిరంలో అత్యాధునిక కంప్యూటర్ యంత్రాల ద్వారా రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్ నేత్రవైద్య సహాయకులు లగిశెట్టి వంశీ సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. కేవలం ఆపరేషన్లే కాకుండా రోగులను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఉచిత వాహన సౌకర్యం. శస్త్రచికిత్స సమయంలో ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. ఆదివారం పరీక్షలు చేయించుకున్న బాధితులను, రాబోయే బుధవారం శస్త్రచికిత్సల నిమిత్తం ప్రత్యేక వాహనాల్లో తరలించనున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ సుమన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి



బోడకుంట చిన్నస్వామి, గీతాంజలి డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ పల్కపాటి రాజేష్ కుమార్, రాంచందర్, బుద్దే రవి చంద్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలోని వైశ్య భవన్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి అభిషేకం, విశేష పూజలు, ఒడి బియ్యం సమర్పించారు. అలాగే వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య మహిళలతో పాటు నాయకులు పాల్గొన్నారు.

## లేక దూడకు ఘనంగా బారసాల

**బంధుమిత్రులకు భోజనం విందు**

**సిద్దమ్మ గా నామకరణం చేసి మూగ జీవి పై మమకారం చాటిన రైతు**

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రానికి చెందిన జనగాం వెంకటేష్ అనే రైతు కు చెందిన ఆవు దూడకు జన్మనివ్వగా, ఆదివారం దూడకు 21 రోజు సందర్భంగా బారసాల ఘనంగా నిర్వహించి ఆవు దూడ పట్ల తన మమకారం చాటుకున్నాడు, ఈ సందర్భంగా తన ఇంట్లో దూడ బారసాల వేడుకగా నిర్వహించుకోవడం ఈ కార్యక్రమానికి విందు భోజనాలను ఏర్పాటుచేసి బంధుమిత్రులను ఆహ్వానించడం ప్రత్యేకత సంతరించింది, దూడకు పూలు నూతన వస్త్రాలతో అందంగా అలంకరించి పెద్దమ్మ పేరు నామకరణం కూడా చేసి మూగజీవం పై వెంకటేష్ చూపిన ఆత్మీయత మమకారం పలువురినీ ఆకట్టుకుంది,

## జిల్లా కేంద్రంలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:

శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు పట్టణంలోని ఆర్యవైశ్య వాసవి మాత ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా పట్టణ ఆర్యవైశ్యులు జరిపారు.. ఈ కార్యక్రమ ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అనంతరం కుంకుమ పూజలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పట్టణ ఆర్యవైశ్యులు జరిపారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ , కౌన్సిలర్లు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు శిరుప అనిల్ , పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు..



## రైతుల ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

చొప్పదండి,ప్రభాతవార్త:



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి కోరారు.ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చొప్పదండి మండల పరిధిలోని గుమ్ములాపూర్, కొలిమికుంట, చాకుంట, వెదురు గట్ట గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ జమునా రాణితో కలిసి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం కు ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందన్నారు.మధ్యలో దళారులను నమ్మి మోసపోవద్దని తప్పకుండా రైతులంతా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునగాల రాజేందర్, సర్పంచులు లింగాల ఆనంద్, చొక్కాల తిరుపతి, పెంచాల శ్రీనివాస్, సహకార సంఘం సీఈవో కళ్లెం తిరుపతిరెడ్డి, సహకార సంఘ సిబ్బంది మోహన్, మహబూబ్ అలీ, మాజీ డైరెక్టర్లు లంబు రాజిరెడ్డి, సత్తు నరసయ్య, మంగళారపు మల్లారెడ్డితో, రైతులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ ఎన్యూమరేషన్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లా వ్యాప్తంగా ఆదివారం నుండి జనగణన డిజిటల్ నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తన నివాసంలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానంలో స్వయంగా తన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా స్వయంగా వివరాలు నమోదు చేసుకోవడం వల్ల ప్రజల సమయం ఆదా అవుతుందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు.మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఆ సమయంలో ముందుగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన వారు నమోదు సమయంలో పొందిన ఐడి నంబర్ తెలియచేయాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఐడి నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని తెలిపారు.జిల్లా ప్రజలు అందరూ బాధ్యతతో పాల్గొని జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఓ జవహర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**కాటారం కాళేశ్వరం ప్రధాన రహదారిపై హెచ్చరిక బోర్డుల ఏర్పాటు**

కాటారం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన కాటారం సబ్ డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం నడుం బిగించింది. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు, కాటారం డీఎస్పీ ఎ. సూర్య నారాయణ పర్యవేక్షణలో రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు.కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కమలాపూర్ క్రాస్ రోడ్డు నుండి కాళేశ్వరం వరకు గల ప్రధాన రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్ ) పోలీసులు గుర్తించారు. వాహనదారులు అప్రమత్తంగా ఉండేలా ఆయా ప్రదేశాల్లో స్పష్టంగా కనిపించే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. మలుపులు, స్కూల్ జోన్లు మరియు ప్రమాదకరమైన జంక్షన్ల వద్ద ఈ బోర్డులు వాహనదారులకు ముందస్తు సమాచారాన్ని అందిస్తాయన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ సూర్యనారాయణ మాట్లాడుతూ.. వాహనదారులు అతివేగాన్ని నియంత్రించుకోవాలని, ముఖ్యంగా మలుపుల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. హెచ్చరికల పాటింపు వంటి బోర్డులపై ఉన్న సూచనలను గమనిస్తూ ప్రయాణించాలన్నారు.హెల్మెట్ అండ్ సీట్ బెల్ట్ లను ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని పోలీసులు కోరారు.ప్రమాదాల నివారణకు పోలీసులు తీసుకుంటున్న ఈ చర్యల పట్ల స్థానిక ప్రజలు మరియు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చొప్పదండి వార్త

## రామ మందిర నిర్మాణానికి స్థల పరిసరాల చదను

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో బైపాస్ రోడ్డు మార్గంలో నిర్మించ తలపెట్టిన శ్రీరామ మందిర నిర్మాణం కోసం ఆదివారం అడుగులు పడ్డాయి, ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ తోపాటునిర్మాణ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు ఆలయం నిర్మాణం కు ఎంపిక చేసిన స్థల పరిసరాల వద్దకు వెళ్లి చదును చేసే పనులకు శ్రీకారం చుట్టారు, గుట్ట బోరు పరిసరాలు పూర్తిగా జెసిబి యంత్రాల ద్వారా చదను చేపట్టే కార్యక్రమాన్ని అర్చకుడు ప్రణీత్ శర్మ ద్వారా దోషాల నివారణ, శాంతియుక్త వేగంగా పనులు జరగాలని భూమి పూజ చేయించి ప్రారంభించారు, పరిసరాలను చదను చేపట్టిన తర్వాత స్థల కొలతలను హద్దులను ఏర్పాటు చేసిన అనంతరం ఆలయ నిర్మాణానికి సంబంధించి రూపకల్పన జరిపేందుకు కృషి చేస్తున్నట్లు నిర్మాణ కమిటీ అధ్యక్షులు ఎల్లాల జనార్ధన్ రెడ్డి తెలిపారు, కాగా, రామ మందిరం నిర్మాణం పై చేపట్టిన విరాళాల సేకరణ కార్యక్రమానికి భక్తుల నుండి భారీ స్పందన వస్తోందని, నిర్మాణానికి సహకరిస్తున్న దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు,కాగా, సుమారు రూ, 2 నుండి 3 కోట్ల అంచనా వ్యయం తో భారీ ఎత్తున ఆలయాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నందున భక్తులు నిర్మాణానికి మరిన్ని విరాళాలు అందించి సహకరించాలని ఆయన కోరారు,

## గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మల్యాల/ ప్రభాతవార్త

చొప్పదండి ఎమ్మెల్యే సత్యం ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని పోతారం సింగిల్ విండో పరిధిలోగల పోతారం, గొల్లపల్లి, రాజ్నారం, రాంపూర్ గ్రామాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ఆయా గ్రామాల సర్పంచ్లతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామ్ మోహన్ రావు, పోతారం సింగిల్ విండో సీఈవో కంఠం గంగాధర్, పోతారం, రాజారం, గొల్లపల్లి సర్పంచులు కొండ పలకల గోదావేవి,గుర్రం విజయ్ కుమార్, గద్దం నడిపి మల్లేశం, రాజారాం ఉప సర్పంచ్ బక్క శెట్టి శ్రీనివాస్, న్యాయవాది ప్రదీప్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మేక లక్ష్మణ్, బండి రవి గౌడ్ , గుర్రం శ్రీకాంత్, కొత్తకొండ శ్రీనివాస్, నల్ల తిరుపతిరెడ్డి, కంటే అరుణ్, కోరే గంగయ్య పాల్గొన్నారు



# వేములవాడ వార్త

# కేంద్ర ప్రభుత్వం జనాభా గణనలో బిసి గణనను చేర్చాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- వేములవాడలో జనాభా గణన 2026-27 ప్రక్రియ ప్రారంభం**

వేములవాడ, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం జనాభా గణనలో 34వ ప్రశ్నగా బిసి గణను చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వ విప , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జనాభా గణన 2026-27 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2011 తర్వాత మళ్లీ ఇప్పుడు గణన జరుగుతోందని, ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ఆన్‌లైన్‌లో స్వయంగా వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికి వస్తారని, 2027 ఫిబ్రవరిలో పూర్తి స్థాయి గణన ఉంటుందని వివరించారు. 33 ప్రశ్నలతో కూడిన ఈ గణనలో ప్రజలు ఇచ్చే సమాచారం గోప్యంగా ఉంటుందని, ఆర్టీఐ కింద కూడా వివరాలు వెల్లడి కాబోవని స్పష్టం చేశారు. నియోజక వర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలుకు ఈ వివరాలు ముఖ్యమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కుల గణన చేపట్టిందని, కేంద్రం కూడా బిసిల లెక్కలు సేకరిస్తే ఆ వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో న్యాయం జరుగుతుందని అభిప్రాయ పడ్డారు. ప్రతి 800 జనాభాకు ఒక ఎన్యూమరేటర్ నియమించబడుతారని తెలిపారు. వేములవాడ నియోజక వర్గ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని సహకరించాలని కోరారు. ఈ మేరకు ఎన్యూమరేటర్లకు సరైన సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల దాహార్తి తీర్చడానికే చలివేంద్రం ఏర్పాటు

**సర్పంచ్ చిలుక మల్లేశ్వరి అంజిబాబు**

చందుర్తి / ప్రభాతవార్త:




వేసవిలో ప్రయాణికుల, ప్రజల దాహార్తి చేర్చడానికే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచి చిలుక మల్లేశ్వరి అంజిబాబు తెలిపారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు, మండు వేసవిలో ప్రయాణికుల దాహార్తి చేర్చడానికి ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు, గ్రామస్తులతో పాటు ప్రయాణికులందరూ ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి వట్టి మల్ల రవి, వార్డు సభ్యులు, సిఏలు బత్తుల వినోద, విజయలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాగయ్యపల్లిలో స్వీయ గణనపై ప్రజలకు ప్రత్యేక అవగాహన

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన స్వీయ గణన కార్యక్రమంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్వీయ గణన విధానం, ఆన్లైన్ నమోదు ప్రక్రియ, అవసరమైన పత్రాలు, వివరాల నమోదు పద్ధతి గురించి అధికారులు సమగ్రంగా వివరించారు.ప్రతి కుటుంబం తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునేలా దశల వారీ మార్గదర్శకాలు అందించారు. జనాభా, విద్యార్హతలు, ఉపాధి స్థితి, వసతి వివరాలు, కుటుంబ సభ్యుల ఆధార్, మొబైల్ నంబర్లు వంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. తప్పులేని నమోదు ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు అర్హులకు వేగంగా చేరుతాయని తెలిపారు.ఇంటర్నెట్ సౌకర్యం లేని కుటుంబాలకు వలంటీర్లు, పంచాయతీ సిబ్బంది సహాయం అందిస్తారని, ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోవద్దని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, చదువు తెలియని వారు సైతం సులభంగా నమోదు



చేసుకునేలా సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశం, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ లీలారాణి, ఎంఈఓ కిషన్, ఆర్ఐ రమేష్, జీపీవో సంపత్ పాల్గొన్నారు. స్వీయ గణన మాస్టర్ ట్రైనర్ సంతోష్ పాల్గొని స్వీయ గణన విధానంపై ప్రదర్శనతో సహా గ్రామస్తులకు శిక్షణ ఇచ్చారు. గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వలంటీర్లు, వార్డు సభ్యులు కలిసి గ్రామ ప్రజలను చైతన్యపరిచారు. గ్రామస్తులు కూడా సానుకూలంగా స్పందించి తమ వివరాలను నమోదు చేసుకున్నారు.

# స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలి

**వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**ఉపాధ్యాయులకు జన గణనపై అవగాహన సదస్సు**



**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**జన గణన 2027లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన ప్రక్రియను పట్టణ ప్రజలందరూ వినియోగించుకుని విజయవంతం చేయాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఆదివారం వేములవాడ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జన గణన ప్రక్రియపై ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి జన గణన ఇది అని, తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న ఈ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఏప్రిల్ 26 నుండి మే 10వ తేదీ వరకు ప్రజలు తమంతట తామే ఆన్‌లైన్ ద్వారా వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. జన గణన విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులు, ఎన్యూమరేటర్లు ప్రజలకు అవగాహన కల్పించి, సర్వేలో అడిగే 34 ప్రశ్నలకు సరైన సమాచారం సేకరించాలని కోరారు. వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా స్వీయ గణన చేసుకోవాలని, ఇంటింటికి వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించి సమయాన్ని ఆదా చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఉపాధ్యాయులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపయోగంగా నీటి తొట్టి..

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రం లో పశువుల దాహార్తి తీర్చేందుకు 12 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన నీటితొటి ప్రస్తు తం పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. సరైన నిర్వహణ లేకపోవడంతో ఈ తొట్లు చెత్తాచెదారం, మురుగుతో నిండి నిరుపయోగ గా పోయాయి. ప్రస్తుతం వేసవి నేపథ్యంలో గ్రామాల్లో పశువులు, గొర్రెలు, మేకలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఒకప్పుడు పశువులకు దాహం తీర్చిన ఈ నీటితొట్లు ఇప్పుడు శుభ్రపరచకపోవడంతో ఉపయోగం లేకుండా పోయాయని గ్రామస్థులు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు, పశువర్ధక శాఖ సిబ్బంది స్పందించి, ఆయా గ్రామాల్లో ఉన్న నీటి తొట్లను శుభ్రపరచి, నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

**రాకపోకలకు అంతరాయాలు**

**మరమ్మతులు చేపట్టాలంటున్న గ్రామస్తులు**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



వాహనాల రాకపోకలకు విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. పలుమార్లు విద్యుత్ అధికారులకు మరమ్మతులు చేపట్టాలని విన్నవించుకున్న పట్టించుకోవడం లేదు మండలంలోని శివ మంగళపల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ తీగలు ప్రమాదకరంగా మారాయి. గ్రామము నుండి కోనరావుపేట మండల కేంద్రం వైపు వస్తున్న వాహనాలకు రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తీగలు వాహనాలకు కలిగే విధంగా ఉన్నాయి. ప్రతిసారి లోడులు వేసుకొని వెళ్లే వాహనాలకు తీగలు తగలకుండా కట్టెల సహాయంతో పైకి లేపి వెళ్లడంతో ప్రమాదాలు తప్పుతున్నాయని, విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ తీగలను సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జనాభా లెక్కల నమోదు ప్రక్రియ ప్రారంభం

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండలంలో జన గణన జనాభా లెక్కల నమోదు కార్యక్రమాన్ని ఆదివారం తాహశీల్దార్ పుష్పలత, ఎంపిడిఓ నటరాజ్, సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వీయ గణన ద్వారా మీ పూర్తి సమాచారాన్ని ఆన్లైన్ చేసుకోవాలని, మేమంత ఆన్ లైన్ లో నమోదు చేసుకున్నామని, ఈ రోజు నుండి మే 10 వరకు ఆన్లైన్ నమోదు కొనసాగుతుందని మీరు కూడా ఆన్ లైన్ లో స్వీయ గణన నమోదు చేసుకోవాలని కోరారు. మీకు సంబందించిన పూర్తి వివరాలు వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆన్లైన్ లో జన గణన నమోదు చేసుకోవడం ద్వారా సమయం ఆదా అవుతుందని తెలిపారు. మీ కుటుంబ వివరాలు ఫోన్ నంబర్, జిల్లా, పట్టణం,



గ్రామం, పిన్ కోడ్ వివరాలతో పాటు మీ ఇంటి వివరాలు ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలని అలాగే ఇంటి వద్ద లోకేషన్ ఆన్ చేసి అ స్థలంలో రెడ్ మార్క్ చేసిన అనంతరం సబ్మిట్ చేయాలని ఆ తర్వాత మీకు ఒక ఐడి నంబర్ వస్తుందని మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఎస్ఈ ఐడి చూపిస్తే అప్రూవ్ చేస్తారని అన్నారు. జనాభా లెక్కల నమోదు వల్ల రేషన్ కార్డులు తొలగిపోతాయని ప్రభుత్వ పథకాలు రావనే భయభ్రాంతులకు గురి కావద్దని తెలిపారు. ప్రతి ఒక్కరూ అవగాహనతో జనాభా లెక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, బిఎల్వోలు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 333వ ఆరాధన మహోత్సవాలు మండల కేంద్రంలోని గాయత్రీ మాత విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారిని భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు పోలకల రాజగణేశ్ మాట్లాడుతూ జరుగుతున్నది జరగబోయేది కూడా సవివరంగా వివరించిన కాలజ్ఞాన స్వరూపుడు అని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి తన ఆత్మ జ్ఞానంతో వివరించిన కాలజ్ఞానంలో ఒక్కొక్కటి నాటి నుండి నేటి వరకు జరుగుతూ ఉన్నాయన్నారు. కార్యక్రమంలో భాగంగా వేదపారాయణాలు, హారతులు, భజనలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఎంతో వైభవంగా



కొనసాగాయి. కార్యక్రమంలో గాయత్రి మాత పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం లో ఆరాధన ఉత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ పట్టణ సంఘ అధ్యక్షులు పోలుకల రాజ గణేష్, మండల విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు బలభక్తుల కిషన్ ,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రంగదామునిపల్లి గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, సర్పంచ్ జెల్ల అఖిల అనిల్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎనగందుల శ్రీనివాస్, నంచర్ల పీఏసీఎస్ సీఈవో రౌతు మధుకర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిశాంత్, వార్డు సభ్యులు కాంచెట్టి తిరుపతి, గంగయ్య, సతీష్ గౌడ్, నలవాల పోచమల్లు, పెద్దూరి శంకరయ్య, బక్కయ్య, రాము, మల్లేశం తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ నామస్మరణ

గొల్లపల్లి, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ" కార్యక్రమం ఈ వారం కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, శాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బొంకూరు గ్రామ సర్పంచ్ ముల్కాల శిరీష శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ "చదువుకోండి, సంఘటితమవ్వండి, పోరాడండి" అనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సూత్రాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. అంబేద్కర్



ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అలాగే విద్యావంతులుగా ఎదగడమే అంబేద్కర్‌కు ఇచ్చే గొప్ప గౌరవమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు సభ్యులు ఎరవేణి రాహుల్, అంబేద్కర్ వాదులు జేరిపోతుల నరేష్, పొన్నగంటి రాజరత్నం, తుడుం లింగయ్య, మేకల ప్రేమానందం, బోండ్ల నవీన్, కొండ కొమరవెల్లి, సిరికొండ శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బొంకూరు బస్టాండులో చలివేంద్రం ప్రారంభం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని బొంకూరు గ్రామ బస్టాండులో ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాన్ని సర్పంచ్ మూలకాల శిరీష శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటి వసతి కల్పించేందుకు దేవానంది జలంధర్, మాదాస్ కార్తీక్ ముందుకు రావడం అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నారు. వేసవిలో ప్రయాణికులు, స్థానికులకు చలివేంద్రం ద్వారా ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీధర్, వార్డు సభ్యులు పెద్దపల్లి సుధాకర్, సాంబార్ గణేష్, యూత్ అధ్యక్షుడు కట్ల నరేష్, సులిగే శ్రీనివాస్, దేవానంద్ రాజు, సూరముల చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల వివరాలు మ్యాపింగ్ తప్పనిసరి

తహసీల్దార్ ఎండి మజీద్



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** భారత ఎన్నికల కమిషన్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లందరూ తమ వివరాలను తప్పనిసరిగా మ్యాపింగ్ చేయించుకోవాలని తహసీల్దార్ ఎండి మజీద్ సూచించారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో, మండలంలోని ప్రతి ఓటరు తమ గ్రామాల్లోని బూత్ లెవల్ ఆఫీసర్ల వద్ద అవసరమైన వివరాలను సమర్పించాలని తెలిపారు.

## ఈత సరదాకు వెళ్ళి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు

సర్పంచ్‌లు గ్రామాలలో టామ్ టామ్ చేయించాలి

బుగ్గారం ఎస్సై జి.సతీష్

బుగ్గారం ప్రభాతవార్త:



వేసవి కాలం కదా అని ఈత సరదాతో బావుల్లోకి, చెరువుళ్ళోకి వెళ్ళి ప్రాణాల మీదకి తెచ్చుకోవద్దని జగిత్యాల జిల్లా బుగ్గారం ఎస్సై జి.సతీష్ అన్నారు. ఆదివారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన జారీ చేశారు. వేసవి సెలవుల నేపథ్యంలో విద్యార్థులు, యువకులు బావుల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎండలు కూడా బాగా ఉన్నందున వడదెబ్బ తగిలి ప్రాణాలు పోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. అత్యవసరం ఉంటే తప్ప పిల్లలను ఎండలో తిరగకుండా చూడాలన్నారు. బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టడం అత్యంత ప్రమాదకరం అన్నారు. కావున, పిల్లలు బావుల్లోకి, చెరువుల్లోకి వెళ్లకుండా కఠినంగా నిషేధించబడిందన్నారు. పిల్లలు ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా మంచి పుస్తకాలు చదవడం, ఇంట్లో నీడకు ఆడే ఆటలు, క్రీడలు, ఇతర మంచి అలవాట్లలో పాల్గొనడం ప్రోత్సహించాలని సూచించారు. ఎవరైనా ఈతకు వెళ్లిన పక్షంలో వారి తల్లిదండ్రులు, గార్డియన్లు తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు. గ్రామస్థులు బావుల వద్ద భద్రతా చర్యలు తీసుకుని, అవసరమైన ప్రదేశాలలో హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కోరారు. సర్పంచ్ లు ఆయాగ్రామాలలో టామ్ టామ్ (డప్పు చాటింపు) ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని బుగ్గారం ఎస్సై జి.సతీష్ హెచ్చరించారు.

# ధర్మపురి వార్త

## కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యాన్ని విక్రయించాలి

ధర్మపురి,ప్రభాతవార్త



రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర లభించాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిలుముల లావణ్య అన్నారు. డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మండలంలోని తుమ్మెనాల గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకూడదని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, గ్రామ సర్పంచ్ జగదీష్, ఉప సర్పంచ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త:



ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం లో ఆదివారం రోజున వైశాఖ శుద్ధ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి మాత జయంతి వేడుకలను పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో వాసవి మాత చిత్రపటానికి పాలాభిషేకము, పూల మాలవేసి, ఘనంగా వేడుకలు నిర్వహించినారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం సత్యనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షులు యాంసాని రమేష్, ఉపాధ్యక్షులు బీరెల్లి హేమాద్రి, కోశాధికారి ఈగం ప్రసాద్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి మాత కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ పండగగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు, ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, వాసవి మాత ఆశీస్సులు అందరి మీద ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు బీరెల్లి రాము, కొల్లూరి కిషోర్, ఎలగందుల అశోక్, గుంత భాస్కర్, తాటి పెల్లి వంశీ, పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో పిల్లల భద్రతపై ఎస్సై అవగాహన



**పెగడపల్లి, ప్రభాతవార్త:** వేసవి సెలవుల్లో పిల్లల భద్రతపై పెగడపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ అవగాహన కల్పించారు. వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో పిల్లలు బావులు, చెరువులు, కాలువల వద్ద ఈతకు వెళ్లే ప్రమాదం ఎక్కువగా ఉందని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని ఎస్సై సూచించారు. పెద్దల సహాయం లేకుండా పిల్లలు నీటిలోకి దిగకూడదని, ఈత రాని వారు నీటి వనరులకు దూరంగా ఉండాలని తెలిపారు. బావులు, చెరువుల వద్ద జారుడు ప్రదేశాలు, లోతు వంటి ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలను ఒంటరిగా బయటకు పంపకుండా, వారి కదలికలను గమనించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఐ తెలిపారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్**

**-సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకున్న జిల్లా కలెక్టర్**



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : జన గణన 2027 లో భాగంగా స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. జన గణన 2027 లో భాగంగా ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చే నెల 10 వ తేదీ వరకు నిర్వహించనున్న స్వీయ గణన ప్రక్రియను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆదివారం జిల్లా కలెక్టర్ స్వీయ గణన చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వెబ్ సైట్ ద్వారా లాగిన్ కావాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియకు కేవలం 5 నిమిషాల సమయం పడుతుందని, వెబ్ సైట్ పూర్తి స్థాయిలో సురక్షితమని స్పష్టం చేశారు. ప్రజల సమాచారం పూర్తి భద్రంగా ఉంటుందని వెల్లడించారు. ఇంటింటికి వచ్చే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు గుర్తింపు కార్డులు, ఇతర వివరాలు ఇచ్చామని తెలిపారు. జిల్లాలోని ప్రజలు సర్వే కోసం వచ్చే వారికి 34 ప్రశ్నలకు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. స్వీయ గణన లో భాగంగా ప్రజలు ఇచ్చే సమాచారంతో ప్రభుత్వ పథకాలకు అర్హత సాధించడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఈ నెల 26 వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు స్వీయ గణన జిల్లాలో నిర్వహించనున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్వీయ గణన చేసుకోవాలని పేర్కొన్నారు. సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, ఇతర ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగులు వారి మొబైల్ ఫోన్ల ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జనాభా గణన సంబంధించి 1025 మంది ఎన్యూమరేటర్లు, 173 మంది సూపర్ వైజర్లకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి జన గణన అని, డిజిటల్ విధానంలో చేయనున్నారని వెల్లడించారు. ఇప్పటి వరకు 1117 హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ గుర్తించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాసాచారి, ఈడీఎం శ్రీనివాస్, ఎస్ ఓ సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**-ప్రభుత్వ విప్,ఎమ్మెల్యేవిజయరమణారావు**

**-అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ**

**-ప్రభుత్వం ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి వేడుకలు**



సుల్తానాబాద్, ప్రభాతవార్త: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో జీవించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కోరారు. ఆదివారం సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ ఆవరణలో గల శ్రీ వాసవి మాత దేవాలయంలో నిర్వహించిన వాసవి మాత జయంతి, వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాసవి మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాసవి మాత జయంతి వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే విజయరమణారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి, ఆర్యవైశ్య సంఘ గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి, అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శి తొడుపునూరి రాజేంద్రప్రసాద్, క్యాషియర్ కేబీ శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, సంఘ అధ్యక్షురాలు బాదం వాణి ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**•రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**•మంగళపల్లి, నిమ్మపల్లిలో గృహప్రవేశాలు**



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం మంగళపల్లి, నిమ్మపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీర బ్రహ్మేంద్ర స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్మర్తనపేట గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అంతర్జాతీయ పరుగుల పోటీలకు గ్రామీణ యువకుడు



ప్రభాతవార్త కోనరావుపేట: బెంగళూరులో నిర్వహించిన టీసీఎస్ వరల్డ్ ఇంటర్నేషనల్ మారథాన్‌లో కోనరావుపేట మండలం ఏగ్లాస్ పూర్ గ్రామంకు చెందిన అక్కనపెల్లి వినోద్ అనే యువకుడు ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయవంతంగా రన్ పూర్తి చేసి మెడల్ సాధించారు. ఈ విజయంతో ఆయన అంతర్జాతీయ స్థాయి రన్నర్‌గా తన ప్రతిభను మరోసారి నిరూపించుకున్నారు. తాజాగా బెంగళూరు మారథాన్‌లో 10 కిలోమీటర్ల రన్ పూర్తి చేసి అర్హత సాధించాడు. తదుపరి వేదాంత ఢిల్లీ ఇంటర్నేషనల్ మారథాన్‌కు సెలెక్ట్ అయ్యారు. తాను ఇండియన్ ప్రో లెవెల్ రన్నర్‌గా ఎదగడమే తన లక్ష్యమని తెలిపారు. తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. ఒక చిన్న గ్రామమైన ఎగ్లాస్పూర్‌లో జన్మించిన ఆయన, గత 15 సంవత్సరాలుగా కరాటే, కిక్ బాక్సింగ్ కోచ్‌గా సేవలు అందిస్తున్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటే క్రీడలు, ముఖ్యంగా రన్నింగ్, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు

# రాజన్న ఆలయాభివృద్ధికి భారీ విరాళం

**▶రూ.10లక్షలు విరాళంగా అందించిన హైదరాబాద్ వాసి**



వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, విస్తరణకు భక్తుడు భారీ విరాళాన్ని అందించాడు. హైదరాబాద్‌లోని సోమాజిగూడకు చెందిన భక్తుడు నీలగిరి శంకర్ రావు ప్రసూన దంపతులు ఆలయ అభివృద్ధికి రూ. 10లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని వారు దేవస్థానం కార్యనిర్వహణ అధికారికి సమర్పించారు. దేవస్థానం అధికారులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేసి, స్వామివారి ఆశీర్వాదాలు అందజేశారు.

# కొనుగోలు కేంద్రాల్లోని మద్దతు ధర

**•చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం**

**•ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర, ప్రభాత వార్త :



గంగాధర మండలంలోని హిమ్మత్ నగర్, రంగారావుపల్లి, ఉప్పరమల్యాల, కురిక్యాల, మధురానగర్, గంగాధర బూరుగుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కేంద్రాలకు తీసుకువచ్చిన వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆందోళనకు గురికా వద్దని పేర్కొన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి, వారి బ్యాంకు ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో దమ్మని రాము, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సింగల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచ్లు బీర్ల ఆనందం, దాసరి శంకరయ్య, రెండ్ల శ్రీనివాస్, కడారి రేణుక కనకయ్య, వేముల భాస్కర్, పడాల భాగ్యలక్ష్మి రాజన్న, సాగి అజయ్ రావు, మేర్గ కొండయ్య, కర్ర బాపు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో నిరుపేదల సొంతింటి కల సాకారం

**⊙ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**చందుర్తి, ప్రభాతవార్త:** ఆర్థిక స్తోమత లేక సొంతింటిని నిర్మించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదల కు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ గృహాల నిర్మాణంతో సహకారం చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, ఆదివారం చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో పురంశెట్టి రాజు లక్ష్మి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, నిరుపేదల సంక్షేమానికి రూ,.5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు,.తమకు గృహం మంజూరు చేసి గృహప్రవేశానికి హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, సర్పంచులు కటకం మల్లేశం, బొజ్జ మల్లేశం, మోకనపల్లి దేవరాజు, నాయకులు మస్కు మల్లారెడ్డి, గొట్టె ప్రభాకర్ ఏనుగు లచ్చిరెడ్డి, ఎండీ, అజీమ్, అన్వర్ ఉప సర్పంచ్ ఇసాక్ పాల్గొన్నారు.



# జర్నలిస్టు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేత ప్రణవ్.

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గన్ను శ్రీనివాస్ శనివారం గుండెపోటుతో అకస్మిక మృతి చెందగా ఆదివారం మృతుడు శ్రీనివాస్ కుటుంబాన్ని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు, హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యకురాలు పుల్ల రాధలు, శాలపల్లి ఇందిరానగర్ ఉప సర్పంచ్ అశోక్ లు శ్రీనివాస్ చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ శ్రీనివాస్ మృతి ఆయన కుటుంబంతో పాటు హుజూరాబాద్ ప్రాంతానికి తీరని లోటు అన్నారు. బాధ్యత గల జర్నలిస్టుగా ఆయన వృత్తి కొనసాగించిన శ్రీనివాస్ మరెందరికో ఆదర్శం అన్నారు. మృతుడు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు పంజాల జ్యోతి, మొడెం పద్మాలతో పాటు వంతడుపుల రఘులతో పాటు పలువురు పాల్గొన్నారు.

**శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పీటీసీ..**

హుజురాబాద్ నియోజకవర్గం సీనియర్ పాత్రికేయ గన్ను శ్రీనివాస్ నిన్న గుండెపోటుతో మరణించగా జమ్మికుంట మండల మాజీ జెడ్పీటీసీ శ్రీరాం శ్యామ్ గన్ను శ్రీనివాస్ చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులు అర్పించి, మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ మృతుడు శ్రీనివాస్ పత్రిక విలేకరిగా అనేక అంశాల పైన వార్తలు రాస్తూ తక్కువ సమయంలో ఎక్కువ గుర్తింపు తెచ్చుకున్నారని వారు గుర్తు చేసుకున్నారు. శ్రీనివాస్ అకాల మరణం తీరనిలోటు అని వారు భావోద్వానికి గురి అయ్యారు. అనంతరం వారి కుటుంబానికి డాక్టర్ పంజాల రాజయ్య 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. పంజాల రాజయ్య, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, చల్పూర్ మాజీ గ్రామ సర్పంచ్, పోలంపల్లి శ్రీనివాసరెడ్డి, ఈటల రాజేందర్ వ్యక్తిగత సహాయకులు నరేందర్, విజయేందర్ రెడ్డి, గన్ను రవి, గన్ను వినయ్, గన్ను సంపత్ లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.





# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ వ్యక్తి మృతి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

అతివేగంగా వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు అదుపు తప్పి పల్టీ కొట్టి బోల్తా పడిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చెరువుమాదారం గ్రామానికి చెందిన యడవల్లి నాగేశ్వరరావు (52) అనే వ్యక్తి ఆదివారం ఉదయం ట్రాక్టర్ మరమ్మత్తు పనుల నిమిత్తం వెళ్లి పని పూర్తి చేసుకుని తిరిగి వచ్చే క్రమంలో చెరువుమాదారంబుద్దారం రహదారి పై అదుపు తప్పి పల్టీ కొట్టి బోల్తా పడినట్లు గ్రామస్తులు చెప్పారు. దీంతో తీవ్రంగా గాయపడిన నాగేశ్వరరావును హుటాహుటిన నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు రాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. సమాచారం అందుకున్న నేలకొండపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# గణేష్ రియల్ ఏస్టేట్ వ్యాపారి 33 కోట్లకు దివాళా పిటిషన్

**ఖమ్మం టౌన్ఏప్రిల్ 26 ప్రభాతవార్త:**

ఖమ్మం పట్టణానికి చెందిన కొండపల్లి గణేష్ రూ.33 కోట్ల 5 లక్షల 95 వేల కు స్థానిక ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం తనను దివాలాదారుని గా ప్రకటించమని కోరుతూదివాళా పిటిషన దాఖలు చేశారు. కేసులో మొత్తం 95 మందిని రుణదాతలను ప్రతి వాదులుగా చేర్చి, తనగణేష్ రియల్ ఏస్టేట్ వ్యాప్నారలో ఒడుదోడుకులతో పాటు అదిక వడ్డిలకు రుణాలు తీసుకోవడంతో వ్యాపారంలో నష్టాలు రావడంతో పాటు ఈ మధ్యకాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం సరిగా నడవకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నందున ప్రతివాదుల నుండి అధిక వడ్డిలకు అప్పు తెచ్చి అప్పులు చెల్లించే పరి స్థితి లేకపోవడంతో దివాలాదారునిగా తనను ప్రకటించాలని కోరుతూ తన న్యాయవాది ద్వారా కోర్టులో దివాళా పిటిషన దాఖలు చేశారు.

# వినోబానగర్ ప్రాంత పంట చేలల్లో అగ్నిప్రమాదం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 26:**

మండల పరిధిలోని వినోబానగర్ గ్రామ సమీపంలో ఉన్న పంట చేలల్లో ప్రమాదవశాత్తు ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ పరిధిలో రైతులు మొక్కజొన్న, మిరప, పామాయిల్ వంటి పంటలను సాగు చేశారు. కొంతమంది రైతులు పామాయిల్ తోటల్లో అంతర పంటగా మొక్కజొన్నను సాగు చేయడం జరిగింది. మొక్కజొన్న పంట తరుణం అనంతరం రైతుల ఇళ్లకు పంట చేరడంతో చేలల్లో మొక్కజొన్న బెరడు మాత్రమే మిగిలింది. ఎండల తీవ్రత ఎక్కువ కావడంతోపాటు ప్రమాదవశాత్తు ఎండిన మొక్కజొన్నలో నిప్పు పడిన కారణంతో మంటలు వ్యాప్తి చెందాయి. అదే ప్రాంతంలో ఎక్కువ విస్తీర్ణంలో మొక్కజొన్న వేయడం, చేలల్లోనే ఎండిన బెరడు ఉండటంతో మంటలు ఆ ప్రాంతం అంతా ఒక్కసారిగా వ్యాప్తి చెందాయి. మంటలను ఆర్పేందుకు సమాచారం అందుకున్న కొత్తగూడెం ఫైర్ ఇంజన్ ఆ ప్రాంతానికి వచ్చినా కానీ, అటువైపు దారులు లేకపోవడంతో సకాలంలో అక్కడికి చేరుకోలేకపోయింది. అగ్ని ప్రమాదం కారణంగా పక్కనే ఉన్న పామాయిల్, మిరప తోటలకు నష్టం వాటిల్లింది. సంఘటనా స్థలాన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్ గంగావత్ నవీన్, విద్యుత్ శాఖ లైన్మెన్ భాస్కర్, గ్రామస్తులు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పంట పొలాలకు వెళ్లే ప్రాంతంలో అధికారులు దృష్టి సారించి రహదారుల నిర్మాణం జరపాలని, రైతులు, రైతు కూలీలకు సౌకర్యంతో పాటు ఇటువంటి ప్రమాదాలు జరిగిన సమయంలో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

# భానుడి భగభగ..జీవాల విలవిల..!!

## మూగజీవాల రోదన.
## పెరుగుతున్న ఎండ వేడిమి.
## చల్లని పానీయాల వైపు జనం మొగ్గు.

**ఏన్కూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

ఎండలు రోజు రోజుకు దంచి కొడుతున్నాయి.ఎండ వేడిమిని తాళలేక మూగ జీవాలు పడుతున్న రోదన చూడనలవి కాకుండా ఉంది..నీరు లభ్యం కాక గొం తెండి పరితపిస్తున్నాయి.మండలంలో ఉన్న కోతులు..వీధిలో తిరిగే కుక్కలు పశుపక్ష్యాదులు..తదితర మూగజీవాలు ఇండ్లల్లోకి..వీధిలోకి వెళ్లి దాహం తీ ర్చుకుంటున్నాయి.గ్రామాలలో ఉన్న కోతులు ఇండ్లల్లో చొరబడి ఆహార పదా ర్థములను..కాకుండా వాటర్ బాటిళ్లు..గ్లాసులను కూడా లాక్కొని దాహం తీ ర్చుకుంటున్నాయి.కొన్ని పక్షులు నీటి నల్లాలు దగ్గరికి వెళ్లి దాహాన్ని తీర్చుకుం టున్నాయి.గొర్రెలు..మేకలు.. గేదెలు గ్రామ శివారులలో చెట్ల కింద సేద తీరడ ము కనిపించింది.రానున్న రోజుల్లో తీవ్రతకు ఆ దృశ్యం అద్దం పట్టింది

**.పెరుగుతున్న ఎండ వేడిమి..**

వేసవి ఎండ..వేడిమి నానాటికీ అధిక అవుతుంది.ఎండ తీవ్రత ఇప్పటికే సు మారు 40 డిగ్రీల సెల్సియస్ కు చేరుకుంది.ప్రజలు ఎండ తీవ్రతకు తాళలేక ఉదయం 11 :00 గంటలు దాటితే ఇంటి నుండి బయటకు రావడానికి జం కుతున్నారు.పిల్లలు..వయోవృద్ధులు..దంచి కొడుతున్న ఎండకు దడిసి బయ టకు రావడం లేదు.ఎండకి వస్తే వడ దెబ్బ తగులుతుందని భయపడుతున్నా రు..నీరు లభించక పశుపక్ష్యాదులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి.ఉద యం 9:00 గంటలకు సూర్యుడు ప్రతాపం మొదలైతే..సాయంత్రం 6:00 గం టల వరకు ఎండ ఉండడంతో జనం బెంబేలెత్తుతున్నారు.ఎండ వేడిమికి జ నం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.పగటి వేళల్లో జనం బయటకు రావాలంటే నే భయపడుతున్నారు.అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రాని పరి స్థితి..రహదారులన్నీ మధ్యాహ్నం నుండి నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నా యి.గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి ఎండ తీవ్రత అధికంగానే ఉందని చె ప్ప వచ్చు.పగలంతా వేడెక్కిన భూమి..రాత్రి అయితే స్లాబ్..రేకుల నుండి వ చ్చే వేడిమికి సెగకు ఇళ్లలోనూ ఉండలేక ప్ర జలు నానా ఇబ్బందులు పడుతు న్నారు.ఇప్పుడే ఎండ వేడిమి ఈ విధంగా ఉంటే..మే..జూన్ నెలలో మరింత అధికమయ్యే అవకాశం ఉంది.చెరువుల్లో..కుంటలలో ఇప్పటికే నీరు ఇంకి పో యి.

**పేదోడి ఫ్రిడ్జి కి డిమాండ్..**

ఎండాకాలం వచ్చిందంటే పేదోడి ఫ్రిడ్జి (కూజా..కుండ )కీ డిమాండ్ అధికంగా ఉంటుంది.మట్టితో తయారుచేసిన ఈ కుండలు కూజాలను కొనడానికి పేద.. ధనిక అనే తేడా లేకుండా అందరూ వస్తున్నారు.మట్టితో తయారు చేసినకుం డల్లోని నీరు తాగితే ఆరోగ్యానికి మంచిదని ధనికులు సైతం వీటిని కొనుగో లు చేస్తున్నారు.ఒక్కొక్కటి కుండ సైజును బట్టి 250 రూపాయల నుంచి 45 0 రూపాయల వరకు విక్రయిస్తున్నారు.మట్టి బాటిళ్లు..కూజాలను కూడా కొ నుగోలు దారుల అభిరుచులకు అనుకూలముగా తయారు చేసి విక్రయిస్తు న్నారు.

**ఎండ వేడిమికి ప్రత్యామ్నాయ దిశగా ప్రజలు..**

రాబోయే రోజుల్లో తాగు నీటికి చాలా తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితు లు ఉంటాయి.ప్రస్తుతానికి త్రాగు నీటి సమస్య అంతగా లేకున్నా..రాబోయే రోజుల్లో తీవ్రమయ్యే అవకాశం ఉంది.దాహం తీర్చుకోవడానికి ప్రజలు చల్లని పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు.మధ్యాహ్నం సమయంలో చల్లని చెరుకు రసం..కూల్ డ్రింక్ షాపులు..ఐ స్ క్రీమ్ పార్లర్లు కిటకిటలాడుతున్నా యి.నిమ్మకాయ సోడా..జ్యూస్..లస్సీ తో పాటు వివిధ రకాల పండ్ల రసాలు..పానీయాలు..చల్లని మజ్జిగ తాగుతున్న దృశ్యాలు కనిపించడం సర్వసాధార ణమైంది.ఎండకు అనుగుణంగా చల్లని చెరుకు రసం..దుకాణాలు వీధి వీధి లో కనిపిస్తున్నాయి.వీటిని తాగడానికి ప్రజలు తరలి వెళ్లుతున్నారు.పుచ్చకా యలు..కర్బూజాలకు మంచి డిమాండ్ పెరిగింది.సీజన్ కు అనుగుణంగా పు చ్చ కాయలు..కర్బూజాల ధరలు కూ డా గణనీయంగా పెరిగాయి.గతంలో కి లో 40 రూపాయలు ఉన్న ధర నేడు ఏకంగా 100 రూపాయలకు విక్రయిస్తు న్నారు.









# వాసవి కన్యకాపరమేశ్వరీ జయంతి ఉత్సవాలు

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:**

వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు ఘనంగా కరీంనగర్ లో జరిగాయి. ఆదివారం అశోక్ నగర్ వాసవి వీధిలో వెలసిన కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారి జయంతి ఉత్సవాలకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని, పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం అవతరించిన వాసవి కన్యకాపరమేశ్వరీ దేవి ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలని ఆకాంక్షి ంచారు. కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరమని కొనియాడారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ తమ దృష్టికి తెచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నగర ప్రజలకు, అమ్మవారి భక్తులకు జయంతి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిట్టిమల్ల శ్రీనివాస్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కన్న కృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి శ్రీనివాస్, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

